

## పోలింగ్ విధుల పట్ల అవగాహన ఉండాలి

అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్

4లో

సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 12, ఫిబ్రవరి 2025 8 పేజీలు



# నాలుగు వైన్ షాపులు.. 500 బెల్ట్ షాపులు..

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- తాగేందుకు బుక్కెడు నీరు లేని పల్లెలు ఉన్నాయి. కానీ మందు దొరకని పల్లెలు మాత్రం ఒక్కటి లేదు. పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధి పాలవుతున్నాయి. మండల కేంద్రంతో సహా గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. అనుమతి పొందిన వైన్ షాపుల నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిల్లు బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు నిఘావర్గాలు పేర్కొంటున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ అనుసంధానంలో, బెల్టు దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గ్రామాలు తండాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా.. నిరోధించాల్సిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు.

2లో





# నిలిచిన పత్తి కొనుగోలు

రెండు రోజుల్లో కొనుగోలు నిలిపివేత

ఇబ్బంది పడుతున్న రైతులు

ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్: మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం శివారులో ఉన్న ఉషశ్రీ కాటన్-జిన్నింగ్ మిల్లులో సిసిఐ కేంద్రం ఏర్పాటు చేశారు. ఆధార్ సర్వర్ లో సాంకేతిక సమస్యతో గత రెండు రోజులుగా పత్తి కొనుగోలు నిలిచిపోయాయి. రైతులు పత్తి విక్రయించాలంటే ఆధార్ ద్వారా బయోమెట్రిక్ ఇవ్వాల్సి ఉంటుంది. వేలిముద్రలు, ఐరిస్, ఓటీపీ ద్వారా అతనికేట్ చేస్తారు. ఆధార వివరాలను నమోదు చేయకపోతే పతివిక్రయానికి వీలుండదు. గత రెండు రోజులుగా ఆధార్ సర్వర్ లో సాంకేతిక సమస్య తలెత్తి బయోమెట్రిక్ కానీ ఓటిపి కానీ పనిచేయటం లేదు. దీంతో పత్తి విక్రయాలు నిలిచిపోయాయి. రోజుకి 40 నుంచి 50 మంది రైతులు సుమారు 100 క్వింటాల పత్తిని ఇక్కడికి తీసుకు వస్తారు. సర్వర్ ప్రాబ్లం తో రెండు రోజులుగా రైతులు కొనుగోలు కేంద్రం వద్ద పడికాపులు కాయాల్సి వస్తున్నది. రైతులు ట్రాక్టర్లు టాటా ఏస్ వంటి వాహనాల్లో కిరాయికి మాట్లాడుకొని పత్తి తీసుకువస్తుంటారు. ఇప్పుడు రెండు రోజులుగా విక్రయాలు నిలిచిపోవడంతో అదనపు కిరాయి చెల్లించాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. సీసీఐ అధికారుల స్పందిస్తూ రెండు రోజులుగా సర్వర్ పని చేయని మాట వాస్తవమేనని ఈరోజు మెరుగవుతుందని పై అధికారులు తమకు చెప్పినట్లు తెలిపారు



# కీచక టీచర్‌కి దేహశుద్ధి

- పెళ్లైంది ఇద్దరు పిల్లలు.. వేరే మహిళతో అక్రమ సంబంధం
- సహనం కోల్పోయిన భార్య..
- గ్రామస్థులతో కలిసి ఇరువురికి దేహశుద్ధి

2లో

చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) - విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు పరాయి స్త్రీ తో అక్రమ సంభందం ఏర్పాటు చేసుకొని విద్య వ్యవస్థనే అభాసుపాలు చేసిన సంఘటన ఆ వ్యవస్థనే నవ్వుల పాలు చేసింది. పెద్దల సమక్షంలో, పురోహితుల వేదమంత్రాల సాక్షిగా సదరు ఉపాధ్యాయుడు వివాహం చేసుకొని పరాయి మహిళతో అక్రమ సంబంధాన్ని కొనసాగించడాన్ని గుర్తించిన భార్య గ్రామ పెద్దల సమక్షంలో ఆ ఇద్దరు ఉన్న ఇంటికి వెళ్లి ఇరువురికి దేహశుద్ధి చేసారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని చుంచుపల్లి మండలపరిధిలోని చుంచుపల్లి తండాలో ఈ ఘటన జరిగింది.

## మహిళా సమాఖ్య సభ్యులతో వెదురు సాగు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన

4లో





2లో

## చిరుమల్ల జాతర ప్రదేశాన్ని పరిశీలించిన డి.ఎస్.పి రవీందర్ రెడ్డి

భక్తులు పోలీస్ శాఖకు సహకరించాలి- ఎస్సై రాజేందర్



2లో

## చెట్లను సంరక్షించుకోవడం అందరి బాధ్యత ఎఫ్డిఓ కోటేశ్వరరావు

# జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో గిరిజన విద్యార్థి ప్రతిభ

**సత్తాచాటిన బదావత్ సాయి**



చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) – తాజాగా విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో జిల్లా కేంద్రం సమీపంలోని చుంచుపల్లి మండలం బదావత్ తండాకు చెందిన బదావత్ దశరథ్, పద్మ దంపతుల కుమారుడు బదావత్ సాయి ప్రతిభ కనపర్చాడు. ఖమ్మం న్యూ విజన్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్న సాయి జేఈఈ మెయిన్స్ పరీక్ష రాశారు. మొదటి పరీక్షలో 94 పాయింట్లు సాధించిన సాయి రెండో పరీక్షకు అర్హత సాధించాడు. ఏప్రిల్ నెలలో ర్యాంకింగ్ కేటాయించనున్నారు. మే నెలలో జరిగే జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించినందుకు బదావత్ సాయిని పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

# కీచక టీచర్‌కి దేహశుద్ధి

మొదటి పేజీ తరువాయి

విరి వివాహ జీవితంలో వారికి ఇద్దరు మగ పిల్లలు సంతానం. ఎప్పుడు యాద విధిగా స్కూల్ టైం కి వెళ్లి స్కూల్ ఐపోగానే ఇంటికి వచ్చే హరిదాసు ఇంటికి రావడం మానేశాడు. అనుమానం వచ్చి భార్య విజయ నిలదీయగా చెప్పే సమాధానం కరెక్ట్ ఉండేది కాదు. భార్య ఒక సారి భర్తను అనుసరించి ఎక్కడికి వెళుతున్నాడని వెంబడించగా చుంచుపల్లి తండా లో పర్యాయ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని ఉంటున్నాడని తెలియడంతో ఇరువురిని పట్టుకొని నిలదిసింది. తాను ఈ మహిళను వివాహం చేసుకున్నాను, నీతో ,నీ పిల్లలతో తనకు ఏటువంటి సంబంధం లేదని, ఆమెతోనే ఉంటానని, భార్య విజయను కొట్టి పంపించేసాడు. పాల్వంచ పోలీస్ స్టేషన్ లో విజయ పిర్యాదు చేయగా యస్.ఐ వారిని పిలిపించి మాట్లాడారు. తానూ ఎప్పుడో ఆ మహిళను పెళ్లి చేసుకున్నానని, భార్య విజయకి తనకు ఏటువంటి సంబంధం లేదు చెప్పడం జరిగింది. పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. అయిన కానీ ఈ కీచక టీచర్ బుద్ది మారలేదు. ఇంటికి వచ్చి భార్య నీ పలు మార్లు విచక్షణ రహితంగా కొట్టే వాడు. భార్య తల్లితండ్రులు, బంధువులు ఎంత చెప్పినా పెడ చెవిన పెట్టి పరాయ మహిళ దగ్గరికి వెళ్లే వాడు. భార్య విజయకు తన జీతం నుండి ఒక రూపాయి కూడా ఇచ్చే వాడు కాదు. ఇద్దరు పిల్లలు డిగ్రీ చదువుతున్నాను వారికి కాలేజీ ఫీజులు కట్టక, ఇంటిలో సరుకులు లేక విజయ ఎన్నో రోజులు పస్తులు పడుకునేది. ఓపిక పట్టిన విజయ సహనం కోల్పోయింది... కడుపు మండింది... బంధువులతో కలిసి వెళ్లి భర్తకి, మహిళకు దేహశుద్ది చేసి పోలీస్ స్టేషన్ లో మళ్ళీ పిర్యాదు చేశారు.ఇప్పటికైనా ఆ కీచక టీచర్ బుద్ది మారాలని తన భార్య పిల్లలని మంచిగా చూసుకోవాలని బంధువులు, స్థానికులు కోరుతున్నారు. ఏమి జరుగుతుంది విజయాకు న్యాయం జరుగుతుందా? లేదా ఎదురు చూడాలి!!!

# చిరుమల్ల జాతర ప్రదేశాన్ని పరిశీలించిన డి.ఎస్.పి రవీందర్ రెడ్డి

**భక్తులు పోలీస్ శాఖకు సహకరించాలి- ఎస్సై రాజేందర్**

కరకగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – చిరుమల్ల గ్రామంలో జరుగుతున్న శ్రీసమ్మక్క, సారలమ్మ జాతర పరిసర ప్రాంతాన్ని డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు. జాతర వివరాలను ఆలయ కమిటీ ని అడిగి తెలుసుకున్నారు. సిరిమల్ల జాతరకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్ చత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరు కానున్నారు. మంగళవారం కుంకుమ పూజ, మండవెలుగుడు కార్యక్రమంలో జాతర ప్రారంభం కానుంది. ఈనెల 15 వరకు జాతర జరగనుంది. ఈనేపద్యంలో డిఎస్పీ రవీందర్ రెడ్డి పోలీస్ సిబ్బందికి ప్రత్యేక సూచనలు చేశారు. ట్రాఫిక్ జామ్ కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, భక్తులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎస్సై రాజేందర్, ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను సంరక్షించుకోవడం అందరి బాధ్యత ఎఫ్డిఓ కోటేశ్వరరావు



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – చెట్లను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కొత్తగూడెం ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ (ఎఫ్డిఓ) కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సీతాయిగూడెం గ్రామం నుండి అయ్యన్నపాలెం వరకు బీటి రోడ్డుకు రెండు వైపులా ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిలో కలుగుతున్న విపత్తులను ఎదుర్కునేందుకు అడవులను ప్రతి ఒక్కరు సంరక్షించుకోవాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా చెట్లను నాటి పెంచాలన్నారు. కరోనా సమయంలో ఆక్సిజన్ కోసం ఎంతమంది అవస్థలు పడ్డారో అందరికీ గుర్తుందన్నారు. అలాంటి విపత్తులు ఎన్ని వచ్చిన ఎదుర్కునేందుకు గ్రామాల్లో, పట్టణాల్లో, చెట్లను అధికంగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రామవరం రేంజర్ శ్రీనివాసరావు, పెనగడప, దామరచర్ల, సెక్షన్ ఆఫీసర్లు సలూజ, సుక్రు, సిపిఐ మండల కార్యదర్శి బొర్రా కేశవరావు, బీట్ ఆఫీసర్లు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# నాలుగు వైన్ షాపులు.. 500 బెల్ట్ షాపులు..

మొదటి పేజీ తరువాయి

ఓవైపు గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం స్వయం ఉపాధి మార్గాలతో జీవన ఉపాధి కల్పిస్తుంటే మరోవైపు బెల్ట్ షాపులు పల్లె ప్రజలను మత్తులో ముంచెత్తుతున్నాయి. కానీ ఆబ్కారీ శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి కూడా చూడటం లేదు.మండలంలోని వైన్ షాప్ నిర్వాహకులు బెల్ట్ షాపులకు మందు విక్రయించేందుకే అధిక ప్రయారిటీ ఇస్తున్నారు. కస్టమర్స్ కు నేరుగా అమ్మితే ఎమ్మార్పీ వస్తుంది. అదే బెల్ట్ షాప్ కు అమ్మితే ఎంఆర్పీకి మించి అమ్ముొచ్చనే ఉద్దేశంతో వైన్ షాప్ నిర్వాహకులు ఈ పనికి పాల్పడుతున్నారు. వైన్ షాపులలో మామూలు లిక్కర్ ఉంచి.. బెల్ట్ షాపులకు మంచి మందులు సప్లై చేస్తున్నారు. పేరున్న బ్రాండ్లను క్వార్టర్ బాటిల్ పై రూ.30 వరకు ఎక్కువ రేట్లకు బెల్ట్ షాపులకు పంపిస్తున్నారు. మొదట ఎమ్మార్పీ పై రూ.5 అదనంగా అమ్మిన వైన్ షాప్ ల నిర్వాహకులు, ఇప్పుడేమో ఏకంగా క్వార్టర్ బాటిల్ పై రూ.20 అదనంగా బెల్ట్ షాపు నిర్వాహకుల వద్ద తీసుకుంటున్నారు. వాళ్లు మరో రూ.50 చూసుకొని కస్టమర్లకు ఇస్తున్నారు. వైన్ షాపుకు వచ్చిన కస్టమర్లకు మాత్రం అడిగిన బ్రాండ్ లేదని, ఇతర బ్రాండ్లకు చెందిన సీసాలను అంటగడుతున్నారు. దీంతో కొన్నిసార్లు షాపులోని సిబ్బందితో కస్టమర్లు గొడవకు దిగుతున్నా పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. వైన్ షాపుల యజమానుల నిర్వాహకంతో మండలంలో రోజుకో కొత్త బెల్ట్ షాపు పుట్టుకొస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు.

**పచ్చని సంసారాల్లో చిచ్చు..**

మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి ఖర్చేస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహిస్తుండడంతో యువత పెడదారి పడుతున్నారు.

**పేరుకే కిరాణం.. కానీ అమ్మేది మద్యమే !**

అనేకమంది పేరుకే కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజ్ లో పెట్టుకొని మరి విక్రయిస్తున్నారు. వైన్ షాప్ ల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోలు అలాగే బైకుల ద్వారా పేరు మోసిన బ్రాండ్లను పంపించి సొమ్ము చేసుకుంటున్నారు. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుందనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వేసవిలో విద్యుత్ సమస్య లేకుండా ముందస్తుగా చర్యలు

**డీఈ జీవన్ కుమార్, ఏడిఏ ఉమారావ్, ఏఈ వేణుగోపాల్**



పినపాక సూర్య (మేజర్ న్యూస్)– రానున్న వేసవి దృష్టిలో ఉంచుకొని మండలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లుగా విద్యుత్ శాఖ డీఈ జీవన్ కుమార్, ఏడిఏ ఉమారావు ఏఈ వేణుగోపాల్ తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా మంగళవారం పినపాక మండలంలో నూతన 6 ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేస్తున్నట్లు డీఈ తెలిపారు. దుగినేపల్లి, జానంపేట ఏరియా లో పనులు ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ వీరారెడ్డి ఎయల్ఎం మురళీకృష్ణ, లయ ఇన్స్పెక్టర్ అహ్మద్, దుగినేపల్లి ఏ యల్ఎం కామేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్ ) – పాత పాల్వంచలోని శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరగనున్నాయి. రెండవరోజు మంగళవారం దేవాలయం ప్రధాన పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశము, మండపారాధన, గరుడ వాహనము, ధ్వజారోహణము, గరుడ ముద్దా, అగ్ని ప్రతిష్ఠ, భోగానివేదన, మహిళలు పసుపు కొట్టుట వంటి పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, నిర్వాహకులు కిలారి సుజాత, కోండం వెంకన్న, గంగుల చంద్రశేఖర్, ముళ్ళపూడి శ్రీకాంత్, విజయలక్ష్మి, సీతక్క, రాఘవమ్మ, లక్ష్మి, భవాని, జ్యోతి, సత్యవతి, మంగవేణి, జాహ్నవి, కృష్ణవేణి, కమల, రత్నమ్మ, సునీల్, జయ, వనమా రత్నం, మౌనిక, రామ, చంద్రకళ, రమాదేవి, కీర్తి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 12, 13 తేదీలలో అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ 19వ త్రైవార్షిక మహాసభలు

**బిఎంఎస్ కార్యదర్శి మాధవ నాయక్**



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)– ఈ నెల 12, 13 తేదీల్లో అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (ఏబికేఎంఎస్ – బిఎంఎస్ ) 19వ త్రైవార్షిక సమావేశం నాగ్పూర్‌లోని రేషింబాగ్‌లో జరుగుతుందని ఏబికేఎంఎస్–బిఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ, సిపి ఆర్ ఎం ఎస్ –ఎన్ఈ (బిటిటి ), సీల్ మెంబర్ పి. మాధవ నాయక్ పేర్కొన్నారు. సింగరేణి బీఎంఎస్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహాసభను కేంద్ర బొగ్గు, గనుల శాఖ గౌరవ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు.ముఖ్య అతిథిగా బిఎంఎస్ జాతీయ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సురేంద్ర కుమార్ పాండే ,అలాగే బొగ్గు పరిశ్రమల బిఎంఎస్ ఇన్చార్జ్ కె. లక్ష్మారెడ్డి గౌరవ అతిథిగా హాజరవుతారని తెలిపారు.ఈ సమావేశానికి కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్, నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ,సిఎంపిఎఫ్, ఏబికేఎంఎస్–బిఎంఎస్ అనుబంధ యూనియన్లలో పనిచేస్తున్న ముఖ్య కార్యకర్తలు, మహిళలు, ప్రతినిధులు, పదాధికారులు సహా సుమారు 700 మంది హాజరవుతారన్నారు.ఈ సమావేశంలోబొగ్గు గనులలో సేఫ్టీ, భద్రత,వేగంగా తగ్గుతున్న శాశ్వత మానవశక్తి (మ్యాన్‌పవర్), కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల పరిస్థితి, కాలుష్యం, పర్యావరణ పరిరక్షణ, నాణ్యమైన వైద్య సౌకర్యం, సిఎంపిఎఫ్, పెన్షన్ సమస్యలు ప్రధానంగా పలు అంశాలపై చర్చ జరుగుతుందని వివరించారు. ఈ చర్చల అనంతరం భవిష్యత్ ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేయబడుతుందన్నారు.ఈనెల 12న నాగ్పూర్‌లో భారీ ర్యాలీ జరుగుతుందని, 13వ తేదీన కొత్త ఆఫీస్ బేరర్ల ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నుండి 11 ఏరియాలకు చెందిన 30 మందికి పైగా ముఖ్య కార్యకర్తలు ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు.

# కాంగ్రెస్ పాలన ప్రజా వ్యతిరేక పాలన

**హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది**

**బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్**



**భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్)-** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన గుర్తించిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రజా వ్యతిరేక పాలనని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలోప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ విమర్శించారు. పట్టణపరిధిలోని అంబేద్కర్ సెంటర్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ మండల కన్వీనర్ ఆకో జు సునీల్ కుమారు అధ్యక్షతన భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంనిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థాగత ఎన్నికల్లో గులాబీ సైన్యం సత్తా చాటాలని భద్రాచలం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు అంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలో విఫలమైందని ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలు 6 గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మీద వ్యతిరేకతే బిఆర్ఎస్ గెలుపునకు నాంది పలుకుతుందని ఆయన జోష్యం చెప్పారు. భద్రాచలం మండలంలో ఉన్నటువంటి ప్రధాన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బిఆర్ఎస్ కృషి చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే ప్రతి వ్యక్తి కేసీఆర్ సూచనలతో ప్రజల ముందు పార్టీ అభ్యర్థిగానిలబడతారని, నాయకులు కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యముగా పనిచేయాలని కోరారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు కార్యకర్తలుప్రజల్లో విస్తృతంగా తీసుకుపోయి ప్రచారం చేయాలన్నారు.కేసీఆర్ పాలనకు రేవంత్ రెడ్డి పాలనకు తేడా ప్రజలు గమనిస్తున్నారన్నారు. బారాస గెలుపునకు ప్రతీ కార్యకర్త శక్తివంతన లేకుండా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, కొల్లం జయ ప్రేమ్ కుమార్, బత్తుల నరసింహులు, గుంజా ఏడుకొండలు, రామకృష్ణ, పడిసిరి శ్రీనివాస్ మండల మహిళా నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులకు ఐఎన్టియుసి అండగా ఉంటుంది

**ఐఎన్‌టియుసి జనరల్ సెక్రెటరీ గోచికొండ సత్యనారాయణ**




**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు ఐఎన్టీయూసీ అండగా ఉంటుందని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) ప్రధాన కార్యదర్శి, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఇల్లందు బ్రాంచ్ ఇన్చార్జి గోచికొండ సత్యనారాయణ అన్నారు. యూనియన్ సెక్రటరీ జనరల్ ప్రసాద్ ఆదేశాల మేరకు జేకే ఓసి లో పనిచేస్తున్న కాంట్రాక్టు డ్రైవర్ల తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, అసంఘటిత కార్మికులకు యూనియన్ అనేక ప్రయోజనాలను కలుగజేసేందుకు యాజమాన్యంతో చర్చలు జరుపుతున్నదని, ఇందులో భాగంగా వారికి రావలసిన హక్కుల కోసం జీతభత్యాల పెంపు కోసం, సీఎం పిఎఫ్ కటింగ్స్, జీతం స్లిప్పులు మొదలగు విషయాల గురించి చెప్పడం జరిగిందన్నారు. గత సంవత్సరం కాంట్రాక్ట్ కార్మికులకు రూ 5 వేలు ఉత్పత్తి బోనస్ ఇప్పించడం జరిగిందని రాబోవు కాలంలో కూడా వీరికి ప్రత్యేకంగా హాస్పటల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు . అదేవిధంగా కోల్ ఇండియా లో అమలవుతున్న వేతనాలను కూడా ఇప్పించే ప్రయత్నం జరుగుతుందని, నెలకు రూ 22 వేల పైనే జీతం రావడానికి ఐఎన్టీయూసీ కృషి చేస్తున్నదని చెప్పారు.

# పెద్దమ్మ తల్లి ఆలయనికి విరాళం అందించిన టీడీపీ నేత ముద్రగడ వంశీ




**ఇల్లందుటౌన్ ,సూర్య (మేజర్‌న్యూస్)-** ఇల్లందు పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల పెద్దమ్మ తల్లి ఆలయానికి ఇల్లందు నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ బుధవారం రూ 3016 లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ పెద్దమ్మతల్లి సాక్షాత్తు దుర్గామాత భక్తుల కోరికలను నెరవేరుస్తూ ఇల్లందు పట్టణ ప్రజలకు రక్షణ కల్పిస్తూ ఆశీస్సులు అందిస్తున్న ఆ తల్లి దేవాలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తనను ఇల్లందు పార్టీ కార్యాలయంలో కలిసిన పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ వారికి హామీ ఇచ్చారు. నూతనంగా ఎనికైన ముదిరాజ్ కమిటీ సభ్యులను వంశీ అభినందించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ వారు ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కోరారు. ఆలయ అభివృద్ధికి అందరి సహకారం తీసుకొని ముందుకు వెళ్లాలని పదవులను బాధ్యతగా భావించి పనిచేయాలని అన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన మహా శివరాత్రి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని 27వ తేదీన మహా అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధికి ఇల్లందు పట్టణ పుర ప్రముఖులు సహకారం అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, ఆలయ ముదిరాజ్ కమిటీ నాయకులు మొగిలి, శ్రీను, వెంకటేష్, ప్రవీణ్, జాన్సాధం తదితరులు పాల్గొన్నారు.

# సిఏ ఉత్తీర్ణుడైన మోదుగుల గూడెం ఆణిముత్యం పసుపులేటి అనిల్



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు మండలంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మోదుగులగూడెం గ్రామ నివాసి సరస్వతి పుత్రుడు పసుపులేటి అనిల్ ఇటీవల ప్రకటించిన ఫలితాలలో చార్టెడ్ అకౌంటెంట్ (సి ఎ)లో ఉత్తీర్ణుడై విజేతగా నిలిచారు. మండలంలోని మోదుగుల గూడెం గ్రామపంచాయతీ చెందిన పసుపులేటి కృష్ణయ్య, పద్మ దంపతులకు ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నారు.తండ్రి మెషిన్ పనిచేస్తూ తల్లి కూలికి వెళ్తూ కుటుంబాన్ని వెళ్లదీస్తున్న క్రమంలో కుమార్తె పెళ్లి చేశారు. కుమారుడు పసుపులేటి అనిల్ హైదరాబాదులోని ప్రైవేట్ కంపెనీలో పని చేసుకుంటూ తన జీవితాన్ని కుటుంబాన్ని నెట్టుకుంటూ వస్తూ మరో ప్రక్క ఆన్లైన్ సీఏలో జాయిన్ అయ్యారు. ఆరు సంవత్సరాలలో నేడు సీఏలో విజేతగా నిలిచాడు. పసుపులేటి అనిల్ ఇల్లందు పట్టణంలోని భరత్ హైస్కూల్లో పదో తరగతి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు. తర్వాత ఇదే పట్టణంలో చైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్ పూర్తి చేసి మంచి మార్కులతో విజేతగా నిలిచిన అనిల్ ఆర్థిక స్తోమత అంతంత మాత్రము ఉండటంతో హైదరాబాదులోని ప్రైవేట్ కంపెనీలో పని చేస్తూ మరో ప్రక్క ఆన్లైన్ సిఏ లో జాయిన్ అయ్యారు. ఆరు సంవత్సరాల పోరాట ఫలితంగా నేడు సిఏలో ఉత్తర్నుడై విజేతగా నిలిచాడు.రెగ్యులర్గా చదివితేనే ఉత్తీర్ణత సాధించలేని పరిస్థితిలో సీఏ లో నేడు ఆన్లైన్ ద్వారా అభ్యసించి ఉత్తీర్ణత సాధించి విజేతగా నిలిచిన పసుపులేటి అనిల్ మోదుగుల గూడెం గ్రామానికి, ఇల్లందు పట్టణానికి చదువుకున్న పాఠశాలకు కళాశాలకు పేరు తీసుకు వచ్చాడు. ఈ సందర్భంగా సిఏ లో విజేతగా నిలిచిన పసుపులేటి అనిల్ను పుర ప్రముఖులు మేధావులు స్నేహితులు బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు. ఈ అనిల్ ను ఆదర్శంగా తీసుకొని చదువుకోవాలంటే ఆర్థిక స్తోమత అడ్డు రాదని పట్టుదల ఉంటే పనిచేసుకుంటూ బంగారు భవిష్యత్తుకు రూప కల్పన చేసుకుంటూ ప్రణాళిక ద్వార తన జీవితాన్ని తన కుటుంబానికి బంగారు భవిష్యత్తుకు మార్గం వేసుకోవచ్చని పసుపులేటి అనిల్ నిరూపించాడని పలువురు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడని బంధువులు పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

# మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా అరికట్టడంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి**



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) -** మత్తు పదార్థాల వినియోగం, వాటి వలన కలిగే దుష్పలితాలు, అక్రమ రవాణా అరికట్టడంపై చిన్న వయస్సు నుండి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కోర్టు ఏరియాలోని ఎస్టీ గిరిజన వసతి గృహంలో ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మత్తు పదార్థాలు వినియోగం వల్ల ఏర్పడుతున్న దుష్పలితాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా అక్రమ రవాణా విద్యార్థులు తెలిసిన వ్యక్తుల ద్వారా గాని,తెలియని వ్యక్తుల ద్వారా గాని వారికి తెలియకుండానే అక్రమ రవాణాకు బాధ్యులు అయ్యే అవకాశం ఉందని తెలిపారు.విద్యార్థినిలు తెలియకుండా అపరిచిత వ్యక్తులు ఇచ్చే వస్తువులని, పదార్థాలను అందులో ఏమి వస్తువులు ఉన్నాయి అని తెలుసుకొని ఇవ్వడం వల్ల మత్తు పదార్థాల బారిన పడకుండా ఉంటారని బారిన పడకుండా చూసుకునే బాధ్యత మీదే అని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం వసతి గృహ వంటశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు ఇల్లెందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి కె. ఉమా మహేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్, న్యాయవాది మోదుగు వీరేంద్రబాబు, వార్డెన్ భరత్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ప్రజలకు అవగాహన



**జూలూరుపాడు, సూర్య(మేజర్‌న్యూస్) -** భారతదేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న నిక్షయ్ షివిర్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, టిబి సూపర్వైజర్ రఫేల్ మండల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో టీబీ సూపర్వైజర్ రఫేల్ మాట్లాడుతూ క్షయ వ్యాధిపై సమాజంలోని ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. క్షయ వ్యాధిని నిర్మూలించడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.లేని యెడల ఈ వ్యాధి బారిన పడి మరణం సంభవించే అవకాశం ఉందన్నారు.వ్యాధి లక్షణాలు 15 రోజులకు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గిపోవడం, ఆయాసం, అలసట, తెమడలో రక్తం పడటం వంటి లక్షణాలను క్షయ వ్యాధికి ప్రధాన సంకేతంగా గుర్తించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారు, 60 సంవత్సరాలు పైబడిన వారు ఈ వందరోజుల నిక్షయ్ షివిర్ కార్యక్రమంలో పాల్గొని ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని నిర్ధారణ జరిగితే ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన మందులు వాడాలన్నారు. తద్వారా వ్యాధిని తగ్గించుకునే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ,హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తుమ్మల చెరువుకి సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు అందించాలి

**న్యూడెమోక్రసీ పార్టీ డిమాండ్**



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** సీతారామ ప్రాజెక్ట్ నుండి తుమ్మలచెరువుకి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్లు అందించాలని మొండికుంటలో కె.వి.ఆర్ ఫంక్షన్ లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి జక్కుల రాంబాబు అధ్యక్షతన మంఫంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి జలాలను సీతారామ కాలువ ద్వారా సుదూర ఆంధ్ర ప్రాంతానికి నీళ్లను తన్నుకు పోవడానికి ఖమ్మం జిల్లా క్యాబినెట్ మంత్రులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని. ప్రాజెక్ట్ కు ముఖద్వారం గా ఉన్న తుమ్మలచెరువు లోకి నీళ్లను పంపించకుండా నీళ్లను తన్నుకు పోవడం పాలకులకు సరైన పద్ధతి కాదని. తుమ్మలచెరువు కు నీళ్ళని ఎత్తిపోయడం వల్ల అదనంగా ఈ ప్రాంతంలో మరో 25వేల ఎకరాల వ్యవసాయ భూమి రెండవ పంటకు అదనంగా సాగులోకి వస్తుందని, దీని ద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధి చెందడమే కాకుండా, వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరుకుతుందని వారు అన్నారు. తక్షణమే సీతారామ ప్రాజెక్టు నీళ్లను యుద్ధ ప్రతిపాదికన తుమ్మల చెరువును నింపిన తర్వాతనే ఇతర ప్రాంతాలకు తరలించాలని వారు సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తుమ్మలచెరువు ఆయకట్టు రైతులు స్వర్గం బాల నరసయ్య, అసా సత్యనారాయణ, బద్దం సమ్మిరెడ్డి, గురిజాల భీమరాజు, ఐఎఫ్ టియూ జిల్లా ఉపాధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, న్యూ డెమోక్రసీ మణుగూరు డివిజన్ నాయకులు పున్నమి చందు, పిడిఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రణయ్,పి.వై.ఎల్ నాయకులు బంటి పాల్గొన్నారు.

# పోలింగ్ విధుల పట్ల అవగాహన ఉండాలి

**అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) -** ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న జరుగనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఎన్నికల సిబ్బందికి సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళిని అనుసరించి, జిల్లా పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలకు మొత్తం 74 మందికి ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పీవోలు, ఏపీవోలను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ భిన్నంగా ఉంటుందన్నారు. ఈ నెల 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నంబర్లు అందించి వారితో ఓటింగ్ జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీవోలు తమ పర్యవేక్షణలోనే ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి వెంకటేశ్వర చారి, ఎన్నికల సూపరింటెంట్ ధారా ప్రసాద్,డి ఎల్ ఎం టి పూసపాటి సాయి కృష్ణ, కిరణ్ కుమార్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అనాధ శరణాలయంను సజావుగ నడపండి

**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి**



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం పట్టణపరిధిలో బూడిదగడ్డ లోని శ్రీ స్నేహలత సంధ్యలత పిల్లల ఆశ్రమాన్ని మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వాహకుడు కొమరయ్యను అడిగి తెలుసుకున్నారు.వివిధ కారణాల వలన తల్లిదండ్రులను కోల్పోయి, పిల్లల సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన పిల్లలకు సంరక్షణ, విద్య, ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. న్యాయమూర్తి అనాధ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అనాధ శరణాలయంను సజావుగా నిర్వహించాలని అన్నారు. అనంతరం రైటర్ బస్తీలో శ్రీ సత్య సాయి అనాధ వృద్ధాశ్రమమున సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

# ఘనంగా ఘంటసాల వర్ధంతి



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతిని ఖాసిం మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు, వెంకటేశ్వర కళానాట్యమండలి అధ్యక్షుడు భాషా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఘంటసాల చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఖాసిం మాట్లాడుతూ ఘంటసాల వెంకటేశ్వరరావు లేకపోయినా ఆయన పాడిన వెన్నోవేల పాటలు మన ముందు ఇంకా సజీవంగానే మిగిలి ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఖాసిం భాషా, మౌలా రహీం, జాని, రసుల్ మీరా, మస్తాన్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జైల్లో లక్కినేని సురేందర్‌ను పరామర్శించిన టీఆర్ఎస్ నేతలు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలంలోని కొందరు రైతులకు నకిలీ విత్తనాలు సరఫరా చేశారంటూ పెట్టిన కేసులో ఇటీవల అరెస్టు అయిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, బేతంపూడి సొసైటీ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ లక్కినేని సురేందర్ రావు ను ఇల్లందు సబ్ జైలు నుండి ఖమ్మం జిల్లా జైలుకు తరలించారు. ఈ మేరకు టిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధు ,టిఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మెంబర్ దిండిగల రాజేందర్ లు జైలుకు వెళ్లి లక్కినేని సురేందర్ రావును పరామర్శించారు.

# నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)-** పట్టణ కేంద్రంలో హనుమాన్ ఫంక్షన్ లో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సమావేశాన్ని అధ్యక్షుడు తరుణ్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఉపాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు.ఈ క్రమంలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టం సాయి, గోగు గురుమూర్తి వారికి మూడు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్‌లో అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా అనేక పదవులను పొందిన యూత్ కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యువతకు ఎటువంటి సమస్య వచ్చిన అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు. మీ మండలాలలో ఒక మంచి నాయకులుగా గుర్తింపు తెచ్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని రానున్న స్థానిక ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయాలని సోషల్ మీడియాలో ప్రభుత్వ పథకాలపై కాంగ్రెస్ పార్టీపై ఎవరైనా అడ్డగోలు కామెంట్స్ చేస్తే సహించేది లేదని తక్షణమే యువత స్పందించాలని తెలియజేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులకు ఎప్పుడు తన అండదండలు ఉంటాయని ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని ఆ సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలియజేశారు. నియోజకవర్గ నుంచి వచ్చిన అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ నాయకులకు, మహిళ నాయకులకు శుభాకాంక తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిమణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు , సామ శ్రీనివాస్ రెడ్డి , పోలమూరి రాజు, అశ్వాపురం మాజీ ఎంపీటీసీ కమాటం నరేష్, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,కోర్ ఆనంద్ పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాసమల్ల నాగరాజు, బొల్లినేని సురేష్, తలకొల్ల శిరీష రెడ్డి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు మల్లెం కరుణ్, పెంట్యాల వెంకటేష్, కొప్పుల రాంగోపాల్,మణుగూరు, పినపాక, బూర్గంపాడు, అశ్వాపురం ఆళ్లపల్లి మండలాల అధ్యక్షులు మనోజ్, సతీష్, సాయి, హరీష్, వాసం శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య సభ్యులతో వెదురు సాగు




**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన**

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) -** రాష్ట్రంలోని అయిదు జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, అదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాకు వెయ్యి మంది చొప్పున 5000 మంది మహిళా సమాఖ్య సభ్యులతో వెదురు సాగు ప్రయోగాత్మకంగా చేపట్టేందుకు గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్ణయించిందని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రెండవ రోజు ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వెదురు సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని చుంద్రుగొండ, ములకలపల్లి, గుండాల మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ మండలాల్లోని 1000 మంది మహిళా సమాఖ్య సభ్యులను గుర్తించి వారికి వెదురు సాగు పై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వీరికి ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు సరఫరా, నిర్వహణ కోసం నిధులు సమకూర్చడం జరుగుతుంది తెలిపారు. వెదురు మొక్కలు నాటిన తర్వాత నాలుగు సంవత్సరాలకు దిగుబడి ప్రారంభమవుతుందని, అప్పటి నుండి 80 సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరం వెదురు దిగుబడి అమ్మడం ద్వారా రైతు ఆదాయం గడించవచ్చని తెలిపారు. ఇందుకు సంబంధించి సర్టిఫికెట్, మార్కెటింగ్ కు సంబంధించి సెర్ప్, ఇండస్ట్రీ సంస్థ సాంకేతిక సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ నీలేష్, మూడు మండలాల డీపీఎంలు, ఏపీఎం లు, సీసీలు, ఏపీవోలు, ఎఫ్పిఓలు, బిఓడిలు, ఉద్యానవన శాఖ అధికారులు, అటవీశాఖ అధికారులు, ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ అధికారులు రమ్య, శ్రీకాంత్, సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 16న జిల్లాలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ప్రథమ మహాసభ

**జయప్రదం చేయ్యాలని కోరిన రాయల సిద్దు**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** ఈనెల 16న కొత్తగూడెం పట్టణం లో నిర్వహించనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభ ను జయప్రదం చేయాలని టియుసిఐ అనుబంధ మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాయల సిద్దు పిలుపునిచ్చారు. మండల కేంద్రం చంద్రుగొండ క్రాస్ రోడ్డు ఆటో అడ్డా వద్ద కార్మికుల తో కలిసి మంగళవారం కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం సిద్దు మాట్లాడుతూ ఆటో మోటార్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మహాలక్ష్మి పథకంతో ఉచిత బస్సులతో ఆటో కార్మికులకు ఆదరణ లేక రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆటో కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ సంవత్సరానికి రూ 12 వేలను అమలు చేసి మాట నిలబెట్టుకోవాలన్నారు.లేని యెడల టియుసిఐ ఆధ్వర్యంలో కార్మిక ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ నెల 16న కొత్తగూడెంలో జరుగు టియుసిఐ ప్రథమ మహాసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని రాయల సిద్దు కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు కామేష్, యెహాన్, నరేంద్ర, సాయిరాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ




**దమ్మపేట, సూర్య ( మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో పశు వ్యాధులను నివారించే దిశలో ఏర్పాటుచేసిన పశు వైద్య శిబిరాన్ని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలో పలు రకాల వ్యాధులతో మృత్యువాత పడుతున్న పశువులకు, కోళ్లకు వ్యాధుల బారిన పడకుండా తగు వైద్యాన్ని అందించాలని పశువైద్యాధికారులకు సూచించారు. ఈ క్రమంలోనే పశువుల పంచే రైతులకు వ్యాధులు రాకుండా రైతులకు అవగాహన కలిగించాలని ఆయన కోరారు. ఈ దిశలోనే ప్రత్యేక క్యాంపు లను ఏర్పాటు చేసి పశువులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యురాలు తేజ రాణి, శ్యాంబాబు, ప్రశాంత్, మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రా వసంతరావు, తుమ్మల శేషబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో మహిళ మృతి



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

కరెంట్ షాక్ తో ఓ మహిళ మృతిచెందింది ఘటన సత్తుపల్లి మండలం కిష్టారంలో మంగళవారం జరిగింది. వివరాల ప్రకారం కిష్టారం గ్రామానికి చెందిన పానెం సరస్వతి (50) ఉదయం ఉకితి బట్టలను ఆరవేస్తున్న క్రమంలో ఐరన్ దండానికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి షాక్ కు గురి అవ్వటం వలన సరస్వతి అక్కడికక్కడే మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధాకరమైన విషయం ఏమిటంటే ఈమె భర్త 2 నెలల క్రితం మృతి చెందగా వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు వారు చివరికి అనాథలయ్యారు.

# సీతమ్మ కుటుంబ సభ్యులకు సిపిఎం నాయకుల పరామర్శ



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకురాలు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఏడునూతల సీతమ్మ కుటుంబ సభ్యులను మంగళవారం సిపిఎం బృందం పరామర్శించారు. సీతమ్మ గత కొంతకాలంగా ఖమ్మంలోనే ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిన సంగతి విధితమే. సిపిఎం సీనియర్ నాయకులు, పూర్వ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ లు సీతమ్మ కుటుంబ సభ్యులు పరామర్శించి, సానుభూతిని తెలిపారు. వారి వెంట పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

# గన్నవరం హైస్కూల్‌లో బాలల హక్కుల సదస్సు

## -హాజరైన హ్యూమన్ రైట్స్ సొసైటీ టీమ్.



వైరాసూర్యమేజర్ న్యూస్::

వైరా మండలం, గన్నవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో బహుజన అభ్యుదయ సేవా సమితి, హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లుముంత వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన బాలల హక్కుల అవగాహన సదస్సు లో విద్యార్థినీలకు,విద్యార్థులకు మానవ హక్కులు– చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ మా పనులు మేము చేసుకుంటూ కొంత సమయాన్ని మానవ హక్కులను ప్రచారం చేయడానికి స్వచ్ఛందంగా పనిచేస్తూ , ఆశా కార్యకర్తలకు ద్వారా మహిళలకు, విద్యార్థులకు, అంగన్వాడీ లకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. విద్యాహక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని బ్యాడ్ టచ్, గుడ్ టచ్ మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆదూరి మణి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ అయిలూరి శ్రీనివాసరెడ్డి బాల్య వివాహాలు, బాలల హక్కులు, డ్రగ్స్, మైనర్ డ్రైవింగ్ పలు చట్టాలను వివరించారు. అనంతరం పాఠశాల ఇంచార్జ్ డి.రాంబాబు మాట్లాడుతూ బహుజన అభ్యుదయ సేవా సమితి, హ్యూమన్ రైట్స్ సొసైటీ ద్వారా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద వృద్ధులకు సహాయం చేస్తూ ఈ రోజు పాఠశాల లో చదివే విద్యార్థులకు మానవ హక్కులు – చట్టాలను ప్రచారం చేస్తున్న హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు యం.సుధీర్, ఎస్.డి.ఆసిఫ్ పాషా, యం.డి.రఫీ, భద్రు, ఎ. నాగేశ్వరావు, పి. జయకుమార్, ఎ. కళావతి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో పలు కుటుంబ సభ్యులను పరామర్శించిన సండ్ర

కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 11 :

ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను మంగళవారం నాడు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేస్తూ, సంతాపం తెలిపారు, పట్టణ పరిధిలోని అనారోగ్యం, గుండెపోటు లతో మృతి చెందిన లస్కర్ జానీ మియా, గ్రామ కార్యదర్శి జినుగు సీతారాములు, రిటైర్డ్ కండక్టర్ మొండ్రు కుటుంబరావు, రైస్ మిల్లు డ్రైవర్ గౌస్ పాషా, కార్పెంటర్ బుజ్జన్న, కప్పల బంధం గ్రామానికి చెందిన కర్నాటి చిన్న రామిరెడ్డి ల గృహాలకు వెళ్లి వారి చిత్రపటాలకు, పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, సంతాపం తెలిపారు, తను మృతి చెందిన కుటుంబ సభ్యులకు, బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ



మండల నాయకులు పెడకంటి రామకృష్ణ కాటమనేని వెంకటేశ్వరరావు, రావి సూర్యనారాయణ, కొరకొ ప్పు ప్రసాద్, షేక్ కమ్లి, సయ్యద్ అలీ, ఉబ్బన వెంకటరత్నం, సిహెచ్ కిరణ్ కుమార్, పోట్రూ కిరణ్ సయ్యద్ రావుఫ్, పుసులూరి శ్రీనివాసరావు, బైర్ల వెంకటేశ్వరరావు, దార్ల నరసింహారావు, చారు గుండ్ల సందీప్, ఖమ్మంపాటి రమేష్, మాధవరెడ్డి, కర్నాటి సదాశివరెడ్డి, బుడ్డయ్య, నాగేశ్వరావు, మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్రస్థానంలో నిలిచిన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

బిటెక్ రెండవసంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాలు నేడు జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ వారు ప్రకటించిన సంగతి విదితమే.దీనిలో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచి కళాశాల ఘనతను పునరావృతం చేసారని కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి.శేషారత్నకుమారి తెలియజేసారు. బ్రాంచీల వారీగా విద్యార్థులు సాధించిన ఫలితాలు . ట్రిపుల్ ఈ.పెరికలపాటి,ప్రకాష్: ,సురోజు, శ్రీకర్, ఈసిఈ,బడిత. శ్రీనివాస్ ,వేముల. రమ్య,సియస్ సిఅచ్చే. దుర్గ దీక్షిత,రామడుగు. జ్ఞాన సమైక్య: ,గుంజి. నవ్య– సియస్ యంఅనుమోలు సంహిత ,కందూరి. లక్ష్మీ ప్రియ: కారుమూరి. ప్రణయ్ వెంకట సాయి:,గువ్వల.ఆమనిసత్యభాస్కరప్రియ:సెమిస్టర్ గ్రేడ్ పాయింట్ అవరేజ్తో బ్రాంచీల వారీగా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధి కులు ,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బండి. పార్థసారథిరెడ్డి విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ శ్రీమతి బండి.అన్విద వర్చువల్ గా మాట్లా డుతూ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ, విద్యార్థుల కృషి అభినందనీయమని చెప్పారు. కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ పరిధిలో మంచి అకాడమిక్ ఎక్సలెన్స్ ను సాధించే బహుకొద్ది కళాశాలల్లో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల అని చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. కళాశాల పరీక్షల విభాగాధిపతి డాక్టర్ పాముల. శేఖర్ బాబు మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు మొదలగువారు విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

# దీర్ఘాయుష్మాన్ భవ

## – నూతన వధువు వరులను ఆశీర్వదించిన సండ్ర



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 11

: పట్టణానికి చెందిన రిటైర్డ్ చౌకీదారు మౌలానా తనయుడు మజాహర్ కు ఇటీవల వివాహం జరగగా వారి నివాసానికి సండ్ర వెళ్లి నూతన వధువు వరుల కు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో ఆయన వెంట ముస్లిం పెద్దలు సయ్యద్ అలీ, యాకోబ్ ఖాన్, షేక్ కమ్లి, అఫ్రోజ్, సయ్యద్ రావుఫ్, కట్టా అజయ్ కుమార్, పెడకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, శీలంశెట్టి కిరణ్ కుమార్, జహీర్,పొట్రూ. కిరణ్ ఫిరోజ్ పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు

**– 18 ఏళ్లలోపు పిల్లలకు వాహనాలు ఇస్తే జైలుకే!**

**-18 ఏళ్లు ఉంటేనే డ్రైవింగ్ లైసెన్స్? -**

**– మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకూ శిక్ష తప్పదని అధికారుల హెచ్చరిక**











మధిర, సూర్య మేజర్ న్యూస్ :

18 ఏళ్లు దాటని మీ పిల్లలకు టూ వీలర్ ఇస్తుంటే ఇకనుంచి మానుకోండి. బండి నేర్చుకుంటున్నాడని, స్కూలు వరకే కదా అని, సరదా పడ్డాడని చాలామంది తల్లిదండ్రులు మైనర్లకు టూ వీలర్ ఇస్తున్నారు. ఇకనుంచి అలా మీ పిల్లలు దొరికితే పిల్లలతో పాటు తల్లిదండ్రు లను అరెస్ట్ చేసే అవకాశముంది. రవాణాశాఖ నిబంధనల ప్రకారం వాహనాల డ్రైవింగ్ లైసెన్సు పొందే వయస్సు 18 సంవత్సరాలు. అంతకన్నా తక్కువ వయసు ఉన్న పిల్లలు వాహనాలు నడుపుతూ రహదారులపై యథేచ్ఛగా తిరుగుతున్నారు. పిల్లలు వాహనాలు నడుపుతున్న తల్లిదండ్రులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. పరోక్షంగా రోడ్డు ప్రమాదాలకు వారు కారణమవుతున్నారు. ఇది చట్ట ప్రకారం నేరమని, ప్రమాదం జరిగితే నడిపిన బాలలతో పాటు తల్లిదండ్రులు, వాహన యజమానికి కోర్టు శిక్షలు విధించే అవకాశం ఉందని రవాణా శాఖాధికారులు హెచ్చరిస్తున్నారు.

**18 ఏళ్లు ఉంటేనే డ్రైవింగ్ లైసెన్స్?**

గతంలో 16 సంవత్సరాలు నిండితే 50 సీసీ కన్నా తక్కువ సామర్థ్యం ఉండి, గంటలకు 50 కిమీ మాత్రమే ప్రయాణించే బైక్?లను నడిపేందుకు డ్రైవింగ్ లెసెన్స్ పొందేవారు. ప్రస్తుత బైక్‌లు 100 సీసీ కన్నా ఎక్కువే ఉంటున్నాయి. దీంతో ఈ నిబంధన వర్తించే పరిస్థితి లేదు. మోటార్ వెహికిల్ వాహన చట్టం ప్రకారం 18 సంవత్సరాల వయసు నిండిన వారికి మాత్రమే రవాణాశాఖ నుంచి డ్రైవింగ్ లైసెన్స్? జారీ చేస్తున్నారు.

**ప్రమాదాలకు కారణం :**

డ్రైవింగ్ లైసెన్సు పొందే టైంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, నిబంధనలపై ఎగ్జామ్ రాయాల్సి ఉంటుంది. అధికారులు, సిబ్బంది సైతం వాహనదారులకు అవగాహన కల్పిస్తారు. 18 సంవత్సరాలలోపు బాలలకు రహదారి భద్రతా, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండదు. ట్రాఫిక్ సిగ్నల్స్, సూచిక బోర్డులు, రహదారిపై ఎలా వెళ్లాలనే అంశాలపై పట్టు లేకపోవడం, సరిగ్గా డ్రైవింగ్ రాకపోవడం, నియంత్రణ లేక ప్రమాదాలకు కారణం అవుతున్నారని అధికారులు అంటున్నారు.

# పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు .మంగళవారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఆన్ లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో 577 గ్రామ పంచాయతీలు, 5266 వార్డుల పరిధిలో మొత్తం 5284 పోలింగ్ కేంద్రాలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రిసైడింగ్ అధికారి, ఓ.పి.ఓ. లతో పోలింగ్ బృందాలను 20 శాతం బఫర్ తో కలిపి ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఖమ్మం జిల్లాలో మొత్తం 6349 మంది పోలింగ్ అధికారులు, 7898 ఓ.పి.ఓ. లను ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల కమీషన్ కేటాయించిన ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమ ంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, అర్డిఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, జెడ్పి డిప్యూటీ సి.ఈ.ఓ. నాగ పద్మజ, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్జేసి కృష్ణ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎర్రవెల్లి లోని తన వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ ఎస్ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు గుండాల కృష్ణ మంగళ వారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కృష్ణ ఈనెల 17వ తారీఖున అది నేత పుట్టినరోజు సందర్భంగా ముందస్తుగా క శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేసీఆర్ ఆర్ జె సి కృష్ణ తో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగణన గురించి ఆరా తీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులను అధినేత కేసీఆర్ కు కృష్ణ వివరించారు. ఖమ్మం ప్రజలు ఎదుర్కొన్న మున్నేరు వరద సమస్యను ప్రత్యేకించి ఆరా తీసిన అధినేత కేసిఆర్.. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రిటర్నింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.బీసీల పక్షాన మొండి వైఖరి వహిస్తున్న ప్రభుత్వ విధానంపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు.

# ఇంటర్ నెట్ వినియోగంపై పూర్తి అవగాహన కల్గివుండాలి...

## జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఇంటర్ నెట్ వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గివుండాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మజ అన్నారు. సోమవారం సురక్షిత ఇంటర్ నెట్ దినోత్సవం పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందికి ఇంటర్ నెట్ వినియోగంపై చేపట్టిన వర్క్ షాప్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పాల్గొన్నారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వ శాఖ, ఐసియా ప్రాజెక్ట్ ద్వారా, యన్ఐసి, సీడాక్ కేంద్ర సంస్థల సహకారంతో సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాల్లో సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై వర్క్ షాప్ నిర్వహించారని, ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో యన్ఐసి జిల్లా కేంద్రం ఆధ్వర్యంలో సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా రెవెన్యూ అధికారిణి తెలి పారు. వర్క్ షాప్ లో భాగంగా యన్ఐసి అధికారులు డి.ఐ.ఓ. రాం ప్రసాద్, డి.ఐ.ఏ. భిక్షు సురక్షిత ఇంటర్ నెట్ వినియోగం, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తలు అంశాలపై అధికారులకు, సిబ్బ ందికి అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా సురక్షిత ఇంటర్ నెట్ విని యోగంపై రూపొందించిన బ్రోచర్ ను జిల్లా రెవెన్యూ అధికారిణి ఆవిష్కరి ంచారు.కార్యక్రమంలో శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కవితను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్జేసి కృష్ణ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎం.ఎల్.సి. కల్వకుంట్ల కవిత ను బి .ఆర్.ఎస్.పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ మంగళవారం హైదారా బాద్ లోని ఆమె నివాసం లో మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన, బీసీ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేకూర్చే విధంగా ప్రకటించిన బీసీ కులగణన నివేదికలపై చర్చించారు. బీసీల పక్షాన బిఆర్ఎస్ పార్టీ వ్యవహరించనున్న విధానాల గురించి ఇరువురు చర్చించారు.

# తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలి

## -జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు
## -ఘనంగా సాహితి జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్థానిక బురాన్ పురంలోని సాహితి జూనియర్ కాలేజి 9వ వార్షికోత్సవం శనివారం ఐ ఎం ఎ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఖమ్మం డి.ఐ.ఇ.ఓ కే.రవిబాబు , డి ఇ సి మెంబెర్ సింహాచలం ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ప్రిన్సిపాల్ వెంకన్న స్వాగతోపన్యాసంతో విద్యాసంవత్సరంలో సాధించిన ప్రగతి నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.రవిబాబు మాట్లాడుతూ.. విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలని, చదువు తో పాటు క్రీడలు, ఇతర రంగాలలో కూడా ప్రావీణ్యం కల్పించి వారిని ఉత్తమములుగా తయారు చేయటానికి లెక్చ రర్స్, యాజమాన్యం పాటుపడాలని అన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్నా విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణముగా అదునాతన పద్ధతులను అవలంభించి విద్యా బుద్దులు నేర్పించాలని సూచించారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిస కావద్దని మంచి భవిష్యత్ ను ఆగం చేసుకోవద్దని, విద్యా ర్థులందరు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలనీ, చదువు తో పాటు తమలో దాగి ఉన్న ప్రతిభను చూపాలని తల్లిదండ్రులను మోసం చేయద్దు అని వారి కష్టాలను తీర్చటం కోసం కృషి చేయాలి అని అన్నారు. అనుకున్న లక్ష్యాల సాదన కోసం కృషి చేయాలని మొబైల్ ఫోన్ అనే మహమరి నుండి బయటకు రావాలి అని బండి నడిపేటప్పుడు జాగ్రతలు తీసుకోవాలని కష్టపడి ఇష్టంతో చదవాలని కోరారు .ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అతిధి చేతులమీదుగా మేమోంటో లను బహుకరించటం జరిగింది. కాలేజీలో సీనియర్ వాణిజ్య శాస్త్రం లెక్చరర్ అయిన పద్మారావును అథిదుల చేతులమీదగా సన్మానించటంజరిగింది .ఈ కార్యక్ర మంలో చైర్మన్ నాగేశ్వరరావు, సెక్రటరి కరస్పాండెంట్ శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ , డైరెక్టర్ కొండె వెంకన్న, డైరెక్టర్ తిరుపతయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం పక్కాగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ.....

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-హ్యాండ్ బుక్ పై ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలి**

**-సజావుగా ఎన్నికల నిర్వహణకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు**

**-శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**









**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను రిటర్నింగ్ అధికారులు నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు -2025 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ, ఓటర్ల జాబితా ప్రచురణ, నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థుల నామినేషన్లు నమోదు, నామినేషన్ల స్క్రూటినీ, నామినేషన్ల తిరస్కరణకు గల కారణాలు నమోదు, వ్యాలీడ్ నామినేషన్ అభ్యర్థుల జాబితా ప్రచురణ, నామినేషన్ల ఉపసంహరణ పరిశీలన, పోటీలో ఉన్న అభ్యర్థులకు సీరియల్ నెంబర్ ప్రకారం సింబల్ కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ జారీ వంటి వివిధ అంశాలపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాల్సిన సంపూర్ణ బాధ్యత రిటర్నింగ్ అధికారులపై ఉంటుందని, గత అనుభవాలు ఉన్నప్పటికీ హ్యాండ్ బుక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ మరొకసారి నూతనంగా చదవాలని తెలిపారు. మనకు మొత్తం తెలుసు అనుకొని నిర్లక్ష్యం వహిస్తే తప్పులు జరుగుతాయని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఫారంను యధావిధిగా ఎటువంటి మార్పులు లేకుండా స్టేజి 1 రిటర్నింగ్ అధికారి జారీ చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ కార్యాలయాలు గుర్తించాలని, అక్కడ చుట్టు పక్కల నిర్దేశించిన పరిధిలో ఎటువంటి రాజకీయ ర్యాలీలు జరగడానికి వీలు లేదని, నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన తూ.చా. తప్పకుండా పాటించాలని అన్నారు. నామినేషన్ గదిలోకి అభ్యర్థితో పాటు మరో ఇద్దరు ప్రతిపాదితులను మాత్రమే అనుమతించాలని అన్నారు. ప్రతి రోజు మనకు వచ్చిన నామినేషన్ వివరాల జాబితాను ఎప్పటికప్పుడు పంపాలని అన్నారు. 3 రోజుల పాటు వచ్చిన నామినేషన్ లను 4వ రోజు స్క్రూటినీ చేయాలని, అభ్యర్థి వయస్సు, కులం, నామినేషన్ ఫారం పూర్తిగా నింపారా, సంతకాలు ఉన్నాయా, వివరాలు నింపకుండా ఖాళీగా ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని అన్నారు. రిజర్వ్ కేటగిరి సీట్లలో కుల ధృవీకరణ పత్రం చాలా కీలకమని అన్నారు. తిరస్కరించిన నామినేషన్ పై అప్పీల్, నామినేషన్ ఉప సంహరణ గడువు ముగిసిన తరువాత పోటీ అభ్యర్థులను ప్రకటించడం జరుగు తుందని అన్నారు. అభ్యర్థులకు పారదర్శకంగా గుర్తుల కేటాయింపు చేయాలని, అనంతరం సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని అన్నారు. సజావుగా ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడం, భయభ్రాంతుల కు గురి చేయడం నేరమని, దీనికి సంబంధించి సెక్షన్ లతో సహ రిటర్నింగ్ అధికారులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్టేజ్ -2 రిటర్నింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని, పి.ఓ, ఓ.పి.ఓ. లను అవసరమైన మేర ఉన్నారో లేదో పరిశీలించాలని అన్నారు. అభ్యర్థులకు అవసరమైన అనుమతుల జారీ, ప్రచార నిబంధనలు తెలుపడం వంటివి పరిశీలించాలని అన్నారు. ప్రిసైడింగ్ అధికారులు కూడా తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణకు, పోలింగ్ నాడు పాటించాల్సిన విధులపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్నికలు, పోలింగ్ సంబంధించి రిపోర్ట్ లను సకాలంలో పంపేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మనం మొదటిసారి ఎన్నికలు నిర్వహిస్తున్నామనే ఆలోచనతో పని చేయాలని అన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడమే మన ప్రథమ కర్తవ్యమని అన్నారు. ప్రజాస్వామ్య విలువలతో దేశం నిలబడటంలో ఎన్నికలు చాలా కీలకమని, దీనిని సమర్థవంతంగా నిర్వహించడంలో ఉద్యోగులు కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా సన్నద్ధం చేసుకుని ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేయాలని, నోటిఫికేషన్ జారీ చేసిన 3 రోజుల లోపు ప్రతి రోజూ నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్ పేపర్లలో ఖాళీగా ఏమీ ఉంచవద్దని, సంతకాలు పెట్టిన నామినేషన్ పత్రాలను మాత్రమే ఆమోదించాలని అన్నారు. అభ్యర్థి ఎన్ని వార్డులలో నైనా నామినేషన్ దాఖలు చేయవచ్చని, కానీ ఉపసంహరణ గడువు లోపు పోటీ చేసే వార్డు మినహా మిగిలిన వార్డు లలోని నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించిన తర్వాత అభ్యర్థికి స్క్రుటిని తేదీ, సమయంతో కూడిన రిసిప్ట్ అందించాలని, స్క్రుటిని తర్వాత అసంపూర్ణంగా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్ పత్రాలను తిరస్కరించాలని, నామినేషన్ల తిరస్కారం పై అప్పీల్ చేయవచ్చని, ఈ అప్పీల్స్ ను సంబంధిత అధికారులు ఆరవ రోజు సాయంత్రం 5 గంటల లోపు డిస్పోస్ చేయాలని, 7వ రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణ గడువు ఉంటుందని, 3 గంటల తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా ప్రకటన ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# రైతులు అధిక లాభం వచ్చేలా వ్యవసాయ సాగు చేయాలి....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -పెండింగ్ సన్న రకం బోనస్ పై నివేదిక సిద్ధం చేయాలి**

**-బ్యాంకుల వద్ద పెండింగ్ ఉన్న రైతు వివరాల సవరణ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి**

**-పంట పొలాలకు 2 మట్టి రోడ్డులను వెంటనే ఏర్పాటు చేస్తాం**

**-కొత్త స్మశాన వాటిక నిర్మాణానికి గ్రామ తీర్మానం తీయాలి**

**-ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలో రైతులను కలిసి మాట్లాడిన జిల్లా కలెక్టర్**







**ముదిగొండ,/ ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఉన్న భూమి వనరుల నుంచి రైతులు అధిక ఆదాయం సంపాదించేలా వ్యవసాయ సాగు చేయాలని, ఆధునాతన పద్ధతులను పాటించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలో పర్యటించి రైతులతో వివిధ అంశాలపై ముచ్చటించారు. రైతు రుణమాఫీ, సన్న రకం వడ్లకు బోనస్, ఇతర సమస్యలపై రైతుల వెంబటి పంట పొలాల్లో బురదలో చెప్పులు లేకుండా నడుస్తూ కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 2 లక్షల రూపాయల వరకు రుణాలు ఉన్న లక్ష 34 వేల మంది రైతుల వరకు ఖమ్మం జిల్లాలో రుణమాఫీ జరిగిందని, ఆధార్ కార్డు వివరాల నమోదు, బ్యాంకు సాంకేతిక కారణాల వల్ల కొంత మందికి రుణమాఫీ అందలేదని, సంబంధిత రైతుల జాబితా ప్రభుత్వానికి పంపామని అన్నారు. జిల్లాలో సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి బోనస్ క్రింద దాదాపు 140 కోట్లు చెల్లించామని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యం పెండింగ్ బోనస్ వివరాలను రైతుల వారిగా ట్రాక్ చేయాలని, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో సంప్రదిస్తూ త్వరలో రైతులకు పెండింగ్ బోనస్ చెల్లిస్తామని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులు కొత్తగా నమోదు చేసుకునేందుకు ఇప్పుడు అవకాశం లేదని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రభుత్వ నిర్ణయం ప్రకారం అవకాశం వస్తే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకం లో భూమి తక్కువగా నమోదయిందని తెలుపగా, ఎంజాయ్మెంట్ సర్వే చేసి సమస్య పరిష్కారానికి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల బ్యాంకు వివరాలు సరిగ్గా నమోదు కాలేదని పంపినప్పటికి బ్యాంకులలో పెండింగ్ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెంటనే సంబంధిత రైతుల వివరాలను సవరించి దరఖాస్తులను బ్యాంకు మేనేజర్ లు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, లీడ్ బ్యాంకు మేనేజర్ కు ఫోన్ చేసి ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేసే రైతు రుణ మాఫీ, సన్న రకం ధాన్యం బోనస్, రైతు సంక్షేమ పథకాల డబ్బులు ఎట్టి పరిస్థితుల్లో ఇతర రుణాల క్రింద జమ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామంలో 3 వేల జనాభాకు ఒకే స్మశాన వాటిక ఉందని, మరో స్మశాన వాటిక ఏర్పాటుకు గ్రామ పంచాయతీ తీర్మానం చేసి పంపాలని, తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ అన్నారు. ఎటువంటి పంటలు సాగు చేస్తున్నారు, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయా వంటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పెద్ద రైతులతో ఇతర రైతులకు సాగు పద్ధతులు, వ్యవసాయ అధికారుల తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో అమలు అవుతున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. పొల దిగుబడి వచ్చే విధంగా చూడాలని, పొలాల్లో కొవ్వు శాతం అధికంగా వచ్చేలా పశువులకు మేత వేయాలని కలెక్టర్ తెలిపారు. పంట పొలాలకు వెళ్లే విధంగా రెండు మట్టి రోడ్లను వేస్తామని, తర్వాత డాంబర్ రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏ.ఓ., ఏ.ఈ.ఓ. లు, రెవిన్యూ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ప్రజాసేవే పరమావధిగా ఫజల్ బక్షి అడుగులు

- కుల మతాలకతీతంగా మతసామ్రాస్యాన్ని చాటుతున్న యువ నాయకుడు
- ఎమ్మెల్యే జారే మంత్రి పొంగులేటి కి ముఖ్య అనుచరుడిగా గుర్తింపు
- తన ఉద్యోగాన్ని సైతం వదిలేసి ప్రజా సేవకే అంకితమైన ఫజల్
- నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా ఆయన సేవలు భేష్















చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- అతను సామాన్య కార్యకర్త తనకున్న చిన్నపాటి ప్రైవేట్ ఉద్యోగాన్ని సైతం వదిలేసి సొంత గ్రామానికి సేవ చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకొని ప్రజా సేవే పరమావధిగా దూసుకెళ్తున్న యువ నాయకుడు అశ్వారావుపేట నియోజకవర్గం సేవాదళ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫజల్ బక్షి పై సూర్య ప్రత్యేక కథనం... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు మారుమూల గిరిజన గ్రామంలో జన్మించిన మహమ్మద్ ఫజల్ బక్షి చిన్ననాటి నుంచే చదువుల్లో మంచి ఫలితాలు సాధించింది. ఉన్నత చదువులు చదివాడు. అయినా కూడా ప్రభుత్వ ఉద్యోగం రాకపోవడంతో హైదరాబాదులో ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం సాధించి తన కుటుంబంతో సంతోష కారంగా జీవిస్తున్నాడు. అలాగే తన ఊరి పై ఉన్న మమకారంతో అతను ముస్లిం కులానికి చెందిన కూడా ప్రతి సంవత్సరం గ్రామంలో జరిగే హిందువుల పండుగలలో పాల్గొని అందరితో కలివిడిగా ఉండటంతో పాటు ముఖ్యంగా వినాయక చవితి వేడుకల్లో తానే స్వయంగా వినాయక మండపాలను ఏర్పాటు చేసి తన సొంత నిధులతో వినాయక చవితి వేడుకలు నిర్వహించి. మతసామరస్యాని చాటుకుంటూ అందరి మన్నలను అందుకున్నాడు. అలాగే ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిస్తే తక్షమే స్పందించి సహాయం చేయడంలో ముందు వరుసలో నిలుస్తాడు. ఇలా చిన్ననాటి నుంచే చదువుతోపాటు సామాజిక సేవ చేయాలనే లక్ష్యం ఆయనలో బలంగా ఉండేది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావటం కోసం తాను శక్తివంచన లేకుండా పనిచేయటమే కాకుండా స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించుకు న్నాడు. ఎమ్మెల్యే తో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో తాను ఇక పూర్తిస్థాయిలో ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో తన ఉద్యోగాన్ని రాజీనామా చేసి సొంత గ్రామానికి చేరుకొని ప్రజాసేవకే అంకితం అయ్యాడు. నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలను ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించడంలో ఆయన చేస్తున్న కృషి అమోఘమని పలువురు కొనియాడుతున్నారు. ప్రస్తుతం ఫజల్ భక్షి అశ్వారావుపేట నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా సంవత్సరం పాటు తమ సేవలను అందిస్తూ కాంగ్రెస్ పార్టీలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నాడు. అలాగే ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, లకు ముఖ్య అనుచరుడిగా గుర్తింపు తెచ్చుకొని ప్రజాసేవకే అంకితం అయ్యాడు. రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులను అలంకరించి గ్రామం తో పాటు మండలానికి కూడా మంచి పేరు తేవాలని గ్రామస్తులుతో పాటు మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు..

-రాష్ట్ర,జిల్లా సరిహద్దులో ఐదు చెక్ పోస్టులు ఏర్పాటు... నిరంతరం పర్యవేక్షణ

-పోలీసు, భూగర్భ జల, మైనింగ్ శాఖల అధికారులతో పోలీస్ కమిషనర్ సమావేశం







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. అదనపు డీసీపీలు నరేష్ కుమార్ , ప్రసాద్ రావు తో కలిసి అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ అధికారి సాయినాథ్, భూగర్భ జల శాఖ అసిస్టెంట్ అధికారి రమేష్ ఇతర అధికారులతో మంగళవారం పోలీస్ కమిష నర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. చెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. మైనింగ్ అధికారులు పోలీసు శాఖ వారి సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు .జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లు లు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం, అలాంటి ఉల్లంఘన మరియు అక్రమాలపై కేసు లు నమోదు చేయాలని అన్నారు. ప్రదాన నిర్వాహకుల పేర్లను తప్పకుండా బయటకు తీసుకురావాలి.

**ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు..**

కారేపల్లి- కోతా లింగాలా క్రాస్ రోడ్, ముదిగోండ - వల్లాబి,బోనకల్- వత్సవాయి ,మధిర టౌన్- అత్కూర్ క్రాస్ రోడ్ , సతుపల్లి టౌన్- గంగారామ్ రింగ్ సెంటర్ చెక్ పోస్టులలో మైనింగ్ స్టాఫ్ తో పాటు పోలీస్ సిబ్బంది 3 షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పోలీస్ కమిషనర్ వివరించారు.

# నేడు దేవాలయంలో చండీహోమం



**పాల్వంచ రూరల్, సూర్య(మేజర్ న్యూస్)-**
మండలపరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసి యున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో పౌర్ణమిరోజున నిర్వహించే "చండ ీహోమం" బుధవారం రోజున జరుపబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్ రజని కుమారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ చండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగచేయును. ఆర్థిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీహోమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ.2516.00 చెల్లించి టికెట్ పొంది, వారి గోత్రనామములు నమోదు చేసుకోవలెనని తెలిపారు. చండీహోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్రప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడును. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హోమం చేయబడును. హోమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించవలెను. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించాలని కోరారు.

# ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి భాస్కర నాయక్..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -**
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి భాస్కర నాయక్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఓపి రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ క్రమంలోనే మండలంలో ఉన్న రక్త పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి రక్త పరీక్షల విషయంలో ఎటువంటి అవకతవక లకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని రక్త పరీక్ష కేంద్రాల నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనికేషన్ అధికారి డాక్టర్ బాలాజీ పాల్గొన్నారు.

## కొన్ని రోజులు చికెన్‌కు దూరంగా ఉండండి

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**



మరోసారి బర్డ్ ఫ్లూ కలకలం రేపుతుంది పౌల్ట్రీల్లో వరుసగా కోళు మృత్యువాత పడుతున్నాయి. స్థానికులు అధికారులకు సమాచారం ఇవ్వగా.. శాంపిల్స్‌ను టెస్టుల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. రిపోర్ట్సులో బర్డ్ ఫ్లూ పాజిటివ్ నిర్ధారణ అయింది. జిల్లాల్లో కొద్ది రోజులుగా పౌల్ట్రీల్లో వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నట్లు గుర్తించారు. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు చనిపోయిన కోళ్లను దూర ప్రాంతాల్లో ఖననం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రజలంతా కొన్నిరోజుల పాటు చికెన్‌కు దూరంగా ఉండాలని సంబంధిత అధికారులు సూచనలు చేశారు.

## అక్రమ ఇసుక రవాణా నేరం!

### -కామేపల్లి ఎస్ఐ సాయికుమార్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో ఇసుక అక్రమరవాణాను అ రికట్టుటకు గాను, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇసుక రవాణాను అరి క ట్టుట కు గాను ప్రతి పోలీస్ స్టేషన్ వరిధి లో చెక్పోస్టులుఏర్పాటు చే యటం జరిగింది. కామేపల్లి పోలిస్తే స్టేషన్ పరిధిలో కొత్త లింగాల క్రాస్ రోడ్ వద్ద చెక్పోస్టు ఏర్పాటు చేసి సరిమైన పత్రాలు మరియు ఇసుకకు సంబందించి సరియైన బిల్లులు ఆధారాలు పోతే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గత 2 రోజుల క్రితం సరిమైన పత్రాలు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీలను పట్టుకుని అక్రమ రవాణా చేస్తున్న (3) లారిలను పట్టు కోని. కేసు నమోదు చేయడం జరిగింది. ఈరోజు కొత్త లింగాల ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ నందు కామేపల్లి ఎస్సై బి సాయికుమార్. సిఐ.బి తిరుపతిరెడ్డి మరియు సిబ్బంది తనిఖీలు చేస్తుండగా అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు హాజరై తనిఖీ కార్యక్రమాన్ని పర్యవేక్షించినారు. ఈ సందర్భంగా పోలీసులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు

## మిర్చి కొనుగోలుదాన్ని ప్రారంభించాలని అడిషనల్ డెరైక్టర్ కి: శీలం వెంకటనర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సిఫార్సు లెటర్అందజేత



**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

వైరా మార్కెట్ యార్డ్ నందు జిల్లా అధికారుల సమావేశం ఈ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వైరా మార్కెట్ యార్డ్ నందు వైరా నియోజకవర్గంలో అధిక శాతం మిర్చి పంటలు సాగు చేసే రైతులే ఎక్కువగా ఉన్నారు. వారు సుదూర ప్రాంతాలకు వెళ్లి గిట్టుబాటు ధర రాక దళారుల చేతిలో మోసపోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు వారికి అందుబాటులో ఉన్న వైరా మార్కెట్ యార్డ్ నందు మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే రైతులకు లాభదాయకంగా సులభతరంగా ఉంటుందని మార్కెట్ శాఖ అధికారులకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సిఫార్సు లెటర్ తో మండల కాంగ్రెస్ పార్టీ అందించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో మిర్చి పంట సాగుచేసే రైతుల కష్టాలను సాధక బాధలు వారు పడుతున్న ఇబ్బందులను గ్రహించి ఈనాడు ఎమ్మెల్యే గారు చొరవ తీసుకొని అతి త్వరగా మిర్చి మార్కెట్ యాడ్ ను కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు రైతుల పట్ల అంకిత భావంతో పనిచేసుకుంటూ వస్తున్న ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ సమావేశానికి హాజరు కాలేకపోయారు మా ద్వారా అధికారులను కలవమని తెలియజేసి త్వరితగతన మిర్చి యార్డులు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేసినారు.... వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సేలం వెంకట నర్సిరెడ్డి, బోళ్ళ గంగారావు, పాలేటి నరసింహారావు, పొట్టపల్లి శ్రీను వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పనితి శ్రీను, పల్లపు కొండలు, వీరంశెట్టి సీతారాములు, తుమ్మలపల్లి కృష్ణరావు, పినపాక మాజీ సర్పంచ్ రాజు, వల్లం దాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యక్షులుగా మల్లెల సతీష్ ఎన్నిక

### -ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ నూతన కమిటీ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా పెనుబల్లి గ్రామానికి చెందిన మల్లెల సతీష్ ఎన్నికయ్యారు. సోమవారం ఖమ్మంలోని భక్త రామదాసు కలక్షేత్రంలో నూతన ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా మారగాని వెంకట్ గౌడ్, సెక్రెటరీగా కనకారావు, ట్రెజరర్ గా తిరుపతి రావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా మల్లెల సతీష్ ఎన్నికయ్యారు. పెనుబల్లి మండలంలో మూడు పర్యాయాలు అధ్యక్షులుగా కొనసాగిన మల్లెల సతీష్ నాలుగోసారి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎన్నికవడం పట్ల పెనుబల్లి మండల వీడియో, ఫోటోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, ఖమ్మం టౌన్ మేయర్ నీరజా, ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారులు వేముల నరసింహారావు, జిల్లా మాజీ అధ్యక్షులు వేములూరి నాగరాజు, ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ రఘు, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గోదా శ్రీనివాసరావు, జిల్లా సలహాదారులు హరినాథ్, తిరుమల రావు, చాట్ల వీరభద్రం, ట్రెజరర్ పెద్దప్రోలు వరప్రసాద్, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ మల్లెల రాంబాబు, వత్సవాయి కనకాచారి,గుజ్జ హరీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన మల్లెల సతీష్ కు పలువురు అభినందనలు తెలియజేశారు.

## నీలాద్రి సన్నిధిలో తుని పీఠాధిపతులు

### - శ్రీశ్రీశ్రీ అనంత సచ్చిదానంద సరస్వతి స్వామి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

నీలాద్రీశ్వర స్వామి వారిని తుని పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ అనంత సచ్చిదానంద సరస్వతి స్వామి దర్శించుకున్నారు. పెనుబల్లి మండలం నీలాద్రీశ్వర స్వామి వారి దేవస్థానాన్ని సచ్చిదానంద సరస్వతి స్వామి వారు సందర్శనార్థం మంగళవారం విచ్చేశారు. నిలదీశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, ఈవో రమణ ఆలయం మర్యాదలతో తుని పీఠాధిపతులకు స్వాగతం పలికారు. ఆలయంలో నీలాద్రీశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. నీలాద్రి ఆలయం మహోన్నత ఆలయంగా అభివృద్ధి చెందిందని నీలాద్రిలో కొలువైయున్న పరమశివుడు మహిమాన్మితుడని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ ఎదుట బైండోవర్

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండలంలోని 22 గ్రామాలకు చెందిన సుమారు 81 మంది మద్యం గొలుసు నిర్వాహకులను మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎక్సైజ్ అధికారులు బైండోవర్ చేశారు. రానున్న ఎన్నికల నిబంధన నియమావళి మేరకు మద్యం గొలుసు అమ్మకాలను నిలిపివేయాలని సొంత పూచికత్తుతో తహసీల్దార్ పున్నం చందర్ వారిని విడిచిపెట్టారు.

## 13న రైతు వేదికలో దివ్యాంగులకు కృత్రిమ అవయవాల ఎంపిక శిబిరం

**వైరా టౌన్(సూర్య న్యూస్):-**

ఈ నెల 10 నుండి 14 వరకు ఆలింకో సంస్థ నిపుణుల సహకారంతో వృద్ధులకు చేతి కర్రలు,వాకర్స్, వినికిడి యంత్రాలు మొదలగు శారీరక దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందిం చుటకు జిల్లా లో ఐదు నియోజకవర్గాల్లో చేపట్టిన ఎంపిక శిబిరంలో భాగంగా ఈనెల 13న స్థానిక నియోజకవర్గ కేంద్రం రైతు వేదిక నందు కృత్రిమ అవయవాలు అమర్చుటకు అర్హులైన దివ్యాంగుల నుండి కొలతలు తీసుకునే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సిడిపిఓ బాల త్రిపుర సుందరి దేవి ఓ ప్రకటనలో తెలియజేశారు.

ఇట్టి శిబిరమునకు అర్హత కలిగిన వయోవృద్ధులు శారీరక దివ్యాంగులు ఆదాయ ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డ్, 16 సంవత్సరాల పైబడిన వయసు ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, రేషన్ కార్డ్, వైకల్య ధ్రువీకరణ పత్రా లతో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగే అవయవాల కొలతల కార్యక్రమంలో హాజరు కావచ్చని తెలియజేశారు.

## మాజీ మంత్రి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మదన్ లాల్



**వైరా టౌన్ (సూర్య న్యూస్):-**

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును హైదరాబాదులో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసం నందు వైరా మాజీ శాసనసభ్యులు వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ బాణోత్ మదన్ లాల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. హైదరాబాదులో మంగళవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసము నందు జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా నాయకులతో కలిసి భాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలిపే ధ్యేయంగా పనిచేయాలని అందుకు అందరు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ అన్నారు. ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయమే ధ్యేయంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కృషి చేస్తామని పార్టీ శ్రేణులు కూడా సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి - మాజీ ఎంపీ నామ

**హైదరాబాద్ : సూర్య మేజర్ న్యూస్**

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాల శ్రేణులు, బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించు కొనేందుకు కలిసి కట్టుగా కృషి చేయాలని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మాజీ మంత్రి పువ్వాడ నివాసంలో జరిగిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా నామ మాట్లా డుతూ రాష్ట్రంలో రాబోయే మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై చొరవగా స్పందిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని నామ సూచించారు. ఎంపీపీ, జడ్పీ ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కేసిఆర్ గారికి కానుకగా ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా నియో జకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలను గురి ంచి చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్జేసీ కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బొమ్మెర రామ్మూర్తి, ఖమ్మం కార్పొరేషన్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాక్బుల్, ఖమ్మం టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, రఘునాథపాలెం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరునాయక్, ఖమ్మం కార్పొరేషన్ కార్పొరేటర్లు, రఘునాథపాలెం మండలం, ఖమ్మం కార్పొరేషన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# పండిట్ చిత్ర పటంకు నివాళులు అర్పించిన నాయకులు

**-పండిట్ దీనదయాళ్ జీవితం నేటి తరంకు ఆదర్శం**

**-బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



పండిట్ దీనదయాళ్ జీవితం నేటి తరం కు ఆదర్శమని బీజెపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పండిట్ దీనదయాళ్ వర్ధంతి ని నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీజెపీ పార్టీ పటిష్టతకు పునాదులు వేసి అంత్యోదయ ఏకాత్మా మానవతా సిద్ధాంత రూపకర్త స్ఫూర్తి దాత అన్నారు.

ఆధ్యాత్మిక దృష్టితో మానవ సేవ చేయటమే సరైన జీవిత విధానమని పేర్కొన్నారు. ఏకకాల సమగ్ర కార్యక్రమాన్ని సూచించే సమగ్ర మానవతావాదం అనే రాజకీయ తత్వాన్ని దీన ధయాళ్ ఉపాధ్యాయ రూపొందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సయ్యద్ మోహినుద్దీన్,కొండా హర్ష, అల్లు కృష్ణారావు, కందరబోయిన గోపి, తుపాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చికి మద్దతు ధర నిర్ణయించాలి

**-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొనుగోలు చేయాలి**

**-ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి**

**-తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన**



**వైరా టౌన్(సూర్య న్యూస్):-**

మిర్చి క్వింటా కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా సంస్థలు నా ఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం వైరా సుందరయ్య నగర్ లో రైతులు మిర్చి రైతులకు ఆదుకోవాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత రెండు సీజన్లో మిర్చి ధర పూర్తి స్థాయిలో పతనం కావడంతో రైతులకు గిట్టుబాటు కావడం లేదని అన్నారు ,గత సంవత్సరం సీజన్ ప్రారంభం లో ఇరవై ఐదు వేల రూపాయలు ధర ఉంటే నేడు 12 వేల రూపాయలు ధర కి పడిపోయింది అన్నారు.మరో వైపు వైరస్, తెగుళ్లు, నల్లి బారిన పడి దిగుబడి తగ్గింది అని అన్నారు, ఇప్పటికే ఖమ్మం జిల్లా లో నాలుగురు మిర్చి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని అన్నారు మిర్చి రైతులను ఆదుకోవాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల ధర నిర్ణయించి నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని , ఖమ్మం జిల్లా లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, మాది నేని రజినీ, తోట నాగేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, రుద్రాక్షల నరసింహాచారి,బండారుపల్లి వెంకటేశ్వరరావు,యల్లమంచిలి భోగేశ్వరావు, వడ్లమూడి మధు, అమరనేని కృష్ణ, శ్రీనివాసరావు, పాసంగులపాటి చలపతిరావు, చిట్టోజ్ నాగేశ్వరరావు, శీలం వి రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కల సాకారం దిశగా "తుమ్మల" అడుగులు

**-టీ.ఏ.సీ ముందుకు 'సీతారామ' దస్త్రం,-టిఏసి అనుమతితో సీతమ్మ సాగర్ బ్యారేజీ**

**-పరుగులు పెట్టనున్న సీతారామ ఎత్తిపోతల పథకం పనులు**

**-10 లక్షల ఎకరాలకు అందనున్న సాగునీరు**

**-టిఏసి అనుమతులకు అవసరమగు దస్త్రాలతో ఢిల్లీకి అధికారులు**

**-సవరించిన అంచనాలను అనుమతించాలని సీఎంకు లేఖ**



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

సీతారామ ఎత్తిపోతలు, సీతమ్మసాగర్ బహుళార్ధ సాధక ప్రాజెక్టుల నిర్మాణాలతో తన కల సాకారం దిశగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అడుగులు వేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే ఈ ప్రాజెక్టుల పూర్తి చేయడం కోసం మంత్రి తుమ్మల తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. బీడు భూములను సస్యశ్యామలం చేసి 10 లక్షల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించడమే సంకల్పంగా ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వరప్రదాయనిగా సీతమ్మసాగర్ సీతారామ ప్రాజెక్టులు నిలవనున్నాయి. మంగళవారం సీతారామ సీతమ్మసాగర్ సమగ్ర ప్రాజెక్టు నివేదికకు (డీపీఆర్) సంబంధించిన సాంకేతిక అనుమతుల దస్త్రం సాంకేతిక సలహా కమిటీ (టీఏసీ) ముందుకు వచ్చింది. ఢిల్లీలో ఈ ప్రాజెక్టులపై టీఏసీ కీలక అనుమతులపై సమావేశం జరిగింది. ఇందుకోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటిపారుదల శాఖ అధికారులను అప్రమత్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో గోదావరిపై సీతమ్మ సాగర్ బ్యారేజీ, బ్యారేజీ వెనుక జలాల ఆధారంగా ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తి పోతల పథకాల ప్రాజెక్టులకు టిఏసి అనుమతులు ఇచ్చేలా అవసరమగు దస్త్రాలతో పంపారు. కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలో ఉండే టీఏసీ సమావేశానికి రాష్ట్రం నుంచి ఈఎన్సీలు అనిల్ కుమార్, విజయభాస్కరరెడ్డి, కొత్తగూడెం సీ.ఈ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.

**సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల లేఖ....**

తెలంగాణ ప్రభుత్వం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ని చేపట్టిందని గతంలో ఇచ్చిన అంచనాల ప్రకారం పనులకు ఆమోదం తెలిపిందని, సవరించిన అంచనాల ప్రకారం అనుమతులు ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లేఖలో కోరారు. తక్షణమే సవరించిన ఎస్టిమేట్ పనులకు అనుమతులు ఇవ్వాలని కోరారు. పరిపాలన పరమైన అనుమ తులతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవచ్చునన్నారు. ఈ ఏడాదిలో పనులు పూర్తి చేసి సాగునీరు ఇచ్చేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల కోరారు.

**ఖమ్మం గుమ్మంలో సీతారామం....**

ఖమ్మం గుమ్మంలో సీతారామ ప్రాజెక్టు పరవళ్ళు తొక్కించడం మంత్రి తుమ్మల రాజకీయ కల. ఆయన కల సాకారం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం శరవేగంగా ముందుకు సాగుతుంది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాద్ జిల్లాలో సైతం గోదావరి జలాలు పరుగులు పెట్టనున్నాయి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో గోదావరిపై సీతమ్మ సాగర్ బ్యారేజీ, బ్యారేజీ వెనుక జలాల ఆధారంగా ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తి పోతల పథకాల ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. ఏన్కూర్ లింకు కెనాల్, సత్తుపల్లి లింకు కెనాల్ ద్వారా లక్షలాది ఎకరాలు సాగు నీరు పుష్కలంగా అందనుంది.

# వాడిన వంట నూనెను బయో డీజిల్ గా రీసైక్లింగ్ కు ప్రోత్సహిద్దాం

**- ప్రజా ఆరోగ్యం పై దృష్టి సారిద్దాం**

**- రెస్టారెంట్ల పై అవగాహన ఈకోనోవా ఎనర్జీ సదస్సులో ఫుడ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రజారోగ్యంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆర్. కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు, మంగళవారం నగరంలోని ప్రముఖ రెస్టారెంట్ల యజమానులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఈకో నోవా ఎనర్జీ నిర్వాహకులు కొండా సాయినాథ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కిరణ్ కుమార్ మాట్లాడుతూ ..వంటనూనెను బయో డీజిల్ గా మార్చుటానికి సురక్షితంగా ఉంటుందని, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రారంభించిన రూకో ద్వారా బయో డీజిల్ గా సేకరించడంతోపాటు ఆరోగ్య ప్రమాదాలను తగ్గించవచ్చని క్యాన్సర్ మతిమరుపు వ్యాధులను తగ్గించవచ్చని సూచనలు చేశారు . ఖమ్మం నగరంలోని అన్ని రెస్టారెంట్ల నిర్వాహకులు రోడ్ల వెంబడి రహదారుల వెంట వివిధ వ్యాపారాలు చేసుకొని వినియోగిస్తున్న వాడిన నూనెను వృధాగా పారబోయి వద్దని వివరించారు.ఒకసారి వాడిన నూనెను తిరిగి మరల వంటలకు ఉపయోగించడం వల్ల ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సలహా ఇచ్చారు. ప్రజా ఆరోగ్యమే ధ్యేయంగా రెస్టారెంట్లో వ్యర్థ నూనెను ప్రజల జీవితాలతో చెలగాట మారడమే కాకుండా ఆరోగ్య సైతం దెబ్బతింటాయనీ గుర్తు చేశారు. పర్యావరణ కాలుష్యం ప్రమాదంలో పడకుండా ప్రజల్లో చైతన్య తీసుకురావాల్సిన ఆవశ్యకతను వివరించారు .అతిథులను ఈ సందర్భంగా నిర్వాహకులు కొండా సాయినాథ్ వేదికపై ఆహ్వానించి సన్మానించారు .ఈ సదస్సులో శిక్షణ సేఫ్టీ అధికారి శరత్ కుమార్ పోలాస్ యజమాని పోలా శ్రీనివాసరావు రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు రెస్టారెంట్ యజమానులు నరసింహారావు, సిబ్బంది దీక్షిత్, రవితేజ వర్మ, వివేక్ ప్రీతం, మధు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూలు

### సింగరేణి భవన్ లో నిర్వహించిన సీనియర్ అధికారులు




**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పర్యవేక్షణలో మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ ప్రిలిమినరీ పాసైన వారికి రూ 1లక్ష ప్రోత్సాహం, మెయిన్స్ లోనూ విజయం సాధించిన వారికి మరో రూ 1లక్ష ప్రోత్సాహాన్ని అందించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగానే ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గత 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. వీటిల్లో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, కామారెడ్డి ఎస్పీ సింధూ శర్మ ప్యానెల్ సభ్యులుగా వ్యవహరించారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, తెలంగాణ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్ లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి. ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి అన్న అంశంపై పలు కీలకమైన సూచనలు చేశారు. ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని, సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా మాక్ ఇంటర్వ్యూల్లో పాల్గొన్న అభ్యర్థులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రోత్సహించడం కోసం రెండు విడతలుగా ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఇప్పుడు మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించడం, అలాగే తెలంగాణ భవన్ లో ఉండటానికి ఏర్పాట్లు చేయడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# పారిశుద్ధ పనులను చేయించిన మాజీ కౌన్సిలర్ ప్రత్తి స్వప్న



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** 19వ వార్డులోని సైడ్ కాలల్లో పేరుకుపోయిన సిల్క్ ద్వారా దుర్వాసన వస్తుండడంతో మురుగునీరు నిలిచిపోవడంతో 19వ వార్డు మాజీ కౌన్సిలర్ ప్రతి స్వప్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు గోవింద్ సెంటర్ లోని డ్రైనేజీని జెసిబి తో క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా స్వప్నమాట్లాడుతూ 19వ వార్డులోని ఏ సమస్య ఉన్నప్పటికీ తన సమస్యగా భావించి పనిచేస్తానని పేర్కొన్నారు. గత మున్సిపాలిటీ ఎన్నికలలో ఇండిపెండెంట్గా పోటీ చేసిన తనకు 19వ వార్డు ప్రజలు తనకు సహకరించి అత్యధిక మెజార్టీతో గెలిపించారని అందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని, ఇక ముందు కూడా మీ ఆశీస్సులు ఉంటే 19 వ వార్డులో ఇంకా కృషిచేసి అభివృద్ధి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఏఈ శంకర్, సానీటేషన్ ఇన్స్పెక్టర్ లాలియా, జవాన్ ప్రకాష్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



**అశ్వారావు పేట, సూర్య(మేజర్‌న్యూస్)–** మండల పరిధిలోని పెదవాగు ప్రాజెక్టు బాలుర ఆశ్రమ పాఠశాలోని విద్యార్థులకు పాఠశాల ఎస్‌జిటి సోడెం లక్ష్మిపతి మంగళవారం వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుతున్న దాదాపు 100 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో వారికి ఉపయోగ పడే విధంగా వాటర్ బాటిల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు జరపాలి

### హైదరాబాద్ రాష్ట్ర సదస్సుని విజయవంతం చేయండి : సిపిఐ ఎంఎల్(ఎన్ డి)



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ ఈ నెల 16వ తేదీన హైదరాబాద్ నగరంలోని ఓంకార్ భవన్ లో సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కోరింది. ఇల్లందు మండలం ముకుందాపురం గ్రామంలో గోడపత్రికలను ఆవిష్కరణ అనంతరం సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు సబ్ డివిజన్ కార్యదర్శి బాణోత్ రాంసింగ్ మాట్లాడుతూ కెసిఆర్ నియంతృత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉన్న తెలంగాణ ప్రజలకు 7 గ్యారటీల అంటూ హామీలను కురిపిస్తూ వాటిని నమ్మ పలుకుతూ గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు వాటి అమలును మరిచి కాలయాపన చేస్తున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినప్పటికీ అరకొర బస్సులతో ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేల ఇందిరమ్మ ఇండ్లు అంటూ అనేక దఫాలుగా దరఖాస్తులు తీసుకున్నారే తప్ప ఎంతమందికి ఇస్తున్నారు అనేది కానీ, ఇస్తారా లేదా అనేది గాని స్పష్ట పరచలేదనీ అన్నారు. హామీలను అమలు చేయకుండా గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా వైఫల్యాలకు కారణం గత ప్రభుత్వమే అంటూ ప్రజలను మోసగిస్తున్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వంతో లోపాయికార ఒప్పందం చేసుకుని రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నారు. కాబట్టి హామీలను అమలు చేయాలని, రాష్ట్రంలో ఆప్రజాస్వామ్య పాలనకు వ్యతిరేకంగా జరుగు రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూతి రాంబాబు, రాజమ్మ, ఎలెందర్, విజయ్, పద్మ, వెంకటమ్మ, సారయ్య, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికులకు తోడుగా ఉండే పార్టీ జనసేన పార్టీ

### పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)–** దేశంలో ఏ మూలన ఉన్న జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ తోడుగా ఉండే పార్టీ జనసేన పార్టీ అని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మంగళవారం ఆయన అశ్వారావుపేటలో పర్యటించి అశ్వారావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని ఉమాదేవి కుమారుడు అగ్నిప్రమాదం కారణంగా శరీర భాగాలు కాలడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ క్రమంలో బాలుడ్ని పరామర్శించిన ఎమ్మెల్యే బాలరాజు వారికి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి జనసేన పార్టీ నుండి భరోసా కల్పిస్తూ పార్టీ ఎప్పుడూ తోడుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి దేగల రాము, పసుపులేటి రాము తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల శ్రమదోపిడి ఇంకెంతకాలం - టియూసిఐ

### పోరాటాలకు సిద్ధం కండి

### రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి




**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా, టియుసిఐ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ కొత్తగూడెంలోని, సింగరేణి హెడ్డాఫీస్, హాస్పటల్,బాబు క్యాంప్, కాంట్రాక్ట్ కార్మికుల మస్టర్ అడ్డా వద్ద మంగళవారం విస్తృతంగా మహాసభ ప్రచారం నిర్వహించారు. పిఎస్ సి డబ్ల్యుయు, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి పి సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో, రాష్ట్ర అధ్యక్షులు షేక్, యాకు బ్ షావలి పాల్గొని మాట్లాడుతూ బొగ్గు పరిశ్రమల్లో సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారన్నారు. ఈ కార్మికులకు కోలి ఇండియాలో 2012 నవంబర్, హెచ్పిసి, వేతన ఒప్పందం జరిగి కోల్ ఇండియాలో అమలవుతుందని, సింగరేణిలో అమలు జరగడం లేదన్నారు. దీని మీద సంఘాలు నోరు మెదపడం లేదన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచుటలో కాలయాపన చేస్తుందన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల చట్టబద్ధ హక్కుల ఎడల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంద న్నారు. కనీసం పండగ జాతీయ పండుగ సెలవులు ఇవ్వడం లేదన్నారు. ఇల్లందులో, వాటర్ సప్లై, బెల్టు క్లీనింగ్ కార్మికులకు 4 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల16న కొత్తగూడెంలోని ఉర్దూగర్ ఫంక్షన్ హాల్లో జరుగుతుందని ఈ మహాసభలో సింగరేణి 100 కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో పిఎస్ సి డబ్ల్యుయూ రీజియన్ కార్యదర్శి పి సతీష్, టియుసిఐ జిల్లా నాయకులు ఎం రాజశేఖర్, శంకర్, మరియా, రాధ, మరియా, పుష్ప, వెంకటేశ్వర్లు, విజయ్ లలిత, రమేష్, రాజేశ్వరి, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం–ఏ ఈ రమేష్



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని లింగాలపల్లి, నాయుడుపేట, సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ వినియోగదారులకు మధ్యాహ్నం ఒంటి గంట నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని గండుగులపల్లి ఏఈ రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ 33 కెవి లింగాలపల్లి ఫీడర్ లో నాయుడుపేట వద్ద 33 కెవి నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు ఉన్నందున విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలోనే సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు.

# పాండురంగ భజన మందిరాన్ని సందర్శించిన బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణ



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** పట్టణపరిధిలోని పాండురంగ భజన మందిరాన్ని బహుజన సాహిత్య అకాడెమీ(బిఎస్ఏ) నేషనల్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ సందర్శించారు. ఈ క్రమంలో వారు వారి కుటుంబ సభ్యులు స్వామివార్లను దర్శించుకోవడం జరిగినది. ఆలయ ఈఓ కె.సులోచన, అర్చక – సిబ్బంది వారిని ఆహ్వానించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేసారు. అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మిర్చి క్వింటాకు 25000మద్దతు ధర నిర్ణయించాలి

**-ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి**

**-తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన**



వైరా సూర్యమేజర్ న్యూస్‌ః-

మిర్చి క్వింటా కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా సంస్థలు నా ఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం వైరా సుందరయ్య నగర్ లో రైతులు మిర్చి రైతులకు ఆదుకోవాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత రెండు సీజన్లో మిర్చి ధర పూర్తి స్థాయిలో పతనం కావడంతో రైతులకు గిట్టుబాటు కావడం లేదని అన్నారు ,గత సంవత్సరం సీజన్ ప్రారంభం లో ఇరవై ఐదు వేల రూపాయలు ధర ఉంటే నేడు 12 వేల రూపాయలు ధర కి పడిపోయింది అన్నారు.మరో వైపు వైరస్, తెగుళ్లు, నల్లి బారిన పడి దిగుబడి తగ్గింది అని అన్నారు, ఇప్పటికే ఖమ్మం జిల్లా లో నాలుగురు మిర్చి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని అన్నారు మిర్చి రైతులను ఆదుకోవాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల ధర నిర్ణయించి నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని , ఖమ్మం జిల్లా లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, మాది నేని రజినీ, తోట నాగేశ్వరరావు,కురుగుంట్ల శ్రీనివాసరావు, రుద్రాక్షల నరసింహాచారి ,బండారుపల్లి వెంకటేశ్వరరావు,యల్లమంచిలి భోగేశ్వరావు, వడ్లమూడి మధు, అమరనేని కృష్ణ, శ్రీనివాసరావు, పాసంగులపాటి చలపతిరావు, చిట్టోజ్ నాగేశ్వరరావు, శీలం వి రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులతో బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను భయపెట్టలేరు

**– ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్**





ఖమ్మం:సూర్యమేజర్ న్యూస్‌ః-

కొత్తగూడెం భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్ ను ఖమ్మం సబ్ జైలు నందు పరామర్శించిన ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు లక్కినేని సురేందర్ ను ఇటీవల ఇల్లందు ఎమ్మెల్యే డైరెక్షన్ లో అక్రమ కేసులు మోపి అరెస్ట్ చేసి ఖమ్మం సబ్ జైలు కు పంపడం జరిగింది. ఈ సందర్భంగా తాతా మధు మాట్లాడుతూ.....చ బిఆర్ఎస్ పార్టీ అన్నివేళలా అన్ని రకాలుగా లక్కినేని సురేందర్ కి అండగా ఉంటుంది.చ కాంగ్రెస్ పార్టీ అక్రమ కేసులకు, దౌర్జన్యాలకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బెదిరిపోరు, కచ్చితంగా ప్రతీకారం ఉంటుందని హెచ్చరిస్తున్నాను. కకేటీఆర్ గారి నాయకత్వంలో మా పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ యొక్క అక్రమాల్ని కచ్చితంగా అడుగడుగునా ఎదుర్కొంటాం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రజాక్షేత్రంలో వారిని ఎండగడతాం. లక్కినేని సురేందర్ కి న్యాయపరమైన సహాయము బిఆర్ఎస్ పార్టీ చూసుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ చేసే మోసపూరిత రాజకీయం ప్రజలందరూ గమనిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక భావం సేవాభావాన్ని పెంపోందిస్తుంది...మధు

**-టీఆర్ఎస్ నేత తాతా మధు బోనాలతో ఘనంగా స్వాగతం...**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి11)అధ్యాత్మిక భావం సేవా భావాన్ని పెంపోందిస్తుందని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు అన్నారు. మంగళవారం కారేపల్లి మండలం కొత్తతండాలో అంజనేయస్వామి ఆలయ ప్రధమవార్షికోత్స వానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు. ఆయనకు గ్రామస్తులు భోనాలు, మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. భోనాల ఊరేగింపులో మహిళలతో కలిసి పాల్గన్నారు. ఆలయ నిర్వాహణ కమిటీ సభ్యుడ్కెన సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్ -అచ్చుమ్మ దంపతుల ఆధ్వర్యంలో పూజాతంతును అర్చకులు సురేష్ శర్మ నిర్వహించారు. ఈసందర్బంగా గ్రామస్తులకు ఎమ్మెల్సీ తాతా మధు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తతండా గ్రామస్తులు ఐక్యంగా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్జిల్లా నాయకులు తోటకూరి పిచ్చయ్య, ముత్యాల వెంకటప్పారావు, సోసైటీ చ్కెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చ్కెర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్, మాజీ వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సోసైటీ డ్కెరక్టర్ అడ్డగోడ ఐలయ్య, మాజీ ఎంపీటీసీ దారావత్ పాండ్యానాయక్, బీఆర్ఎస్ నాయకులు అడపా పుల్లారావు,చాగంటి కోటయ్య, మండెపూడి కోటి గ్రామపెద్దలు భూక్యా బాలాజీ, అజ్మీర శంకర్, బాదావత్ రాందాస్. తేజావత్ సంతు, బాదావత్ శ్రీను, మాలోత్ మోహన్ అజ్మీర సక్రు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పీహెచ్సీని సందర్శించిన డీఎంహెచ్వో...

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి11మండల కేంద్రంలోని పీహెచ్సీని డీఎంహెచ్వో డాక్టర్కళావతిబాయి మంగళవారం సందర్శించారు. పీహెచ్సీలో రికార్డులు పరిశీలించారు. మందుల నిల్వాలు, ఓపీ వివరాలను మండల వైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్ను అడిగి తెలుసుకున్నారు .వైద్యసిబ్బందితో సమీక్షించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డీఎంహెచ్వో వెంట డీఐవో డాక్టర్ చందునాయక్ ఉన్నారు



# ఉన్నత విద్యతోనే బంగారు భవిష్యత్తు...

**-సురక్ష హెల్ప్ లైన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుకుల విద్యార్థులకు గైడ్లు అందజేత**



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..

విద్యార్థులకు ఉత్తమ విద్యాభోదనతోనే బంగారు భవిష్యత్తుకు సాకారమ వుతుందని సురక్ష హెల్ప్ లైన్ ట్రస్ట్ డైరెక్టర్ అన్నారు. మండల పరిధిలో చిన్నమునగాల గ్రామంలో గల మండల పరిష్యత్ ప్రాధమిక పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఐదవ తరగతి గురుకులాల్లో ప్రవేశ పరిక్షకు మెటీరియల్ కు సంబంధించిన గైడ్లను,ఇతర పుస్తకాలను సురక్ష హెల్ప్ లైన్ ట్రస్ట్ అధ్యక్షులు పాపగంటి నాగేశ్వరరావు,పాఠశాల హెచ్ఎం డి.సత్యవతి, టీచర్ నాగమల్లేశ్వ రరావు, గ్రామస్తులుతో కలిసి విద్యార్థులకు అందజేసినారు. మంగళవారం ఏర్పాటు చేసిన ఈ పనిని కార్యక్రమంలో డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడుకున్న ఉన్నత విద్యాబోధన తోనే ఉన్నత భవిష్యత్తుకు సాకారమవుతుందని, అందుకు ప్రధాన మార్గదర్శకులైన ఉపాధ్యాయుల పాత్ర చాలా ప్రాముఖ్యమైనదని, అందుకు తగిన విదంగా విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో చిన్నమునగాల కాంగ్రెస్ నాయకులు పాపగంటి చిన్నబాబు, ఎమ్మార్పీఎస్ కొనిజర్ల మండల అధ్యక్షులు ఇలారపు మురళి, కాంపెల్లి శ్రీను, సురేష్,అశోక్,రమేష్, విద్యార్థులు ఉన్నారు.

# తెలంగాణలో ఖమ్మం, మరో మూడు జిల్లాల్లో సికిల్ సెల్ అనీమియా నివారణ చర్యలు చేపట్టండి..

**- 377 నిబంధన కింద లోక్ సభలో మాట్లాడిన ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**



ఖమ్మం:సూర్యమేజర్ న్యూస్‌ః-

సికిల్ సెల్ వ్యాధి (ఎస్ సీడీ) ప్రభావం తెలంగాణలో ఖమ్మం జిల్లాతో పాటు.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, వరంగల్ జిల్లాల్లోని ఆదివాసుల్లో తీవ్రంగా ఉందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి లోక్ సభలో తెలిపారు. 377 నిబంధన కింద మంగళవారం లోక్ సభలో మాట్లాడారు. ఈ వ్యాధి నివారణకు స్క్రీనింగ్, ముందస్తు రోగ నిర్ధారణ, చికిత్స వ్యూహాలు అవసరమని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో మెరుగైన ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని..ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేశారు. ఈ వ్యాధి బారినపడే వారి సంఖ్య, మరణాలను తగ్గించేందుకు.. కేంద్రం సత్వర చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు.

# రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టు నిర్వాసితుల ఇండ్ల, భూములు సర్వే ..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 11) మండలంలోని భూములు, గృహాలు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చెస్తున్నాం. డోర్నకల్ ..భద్రాచలం రోడ్ వరకు డబ్లింగ్ రైల్వే స్పెషల్ ప్రాజెక్టు కోరకు భూ సేకరణ నిర్వహించగా దానికి సంబంధించి ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులు కొన్ని అభ్యంతరాలను ఉన్నతాధికారులకు పిర్యాదు చేసారు. దీనిపై రెవిన్యూ, రైల్వే అధికారులు మంగళవారం కారేపల్లి గ్రామంలో సర్వే నిర్వహించారు.భూమి మార్కెట్ రేటు, ఇంటి విలువకు బహిరంగ మార్కెట్ అనుసరించి పరిహారం అందేలా చూడాలని నిర్వాసితులు అధికారులను కోరారు.ఈ సర్వేలో ఆర్ఐ సామినేని నర్సింహరావు,రైల్వే జేఈ శ్రీకాంత్రెడ్డి, మండల సర్వేయర్ కిరణ్కుమార్, నిర్వాసితులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 12 ఫిబ్రవరి 2025

# న్యూఢిల్లీలో ప్రపంచ పుస్తక ప్రదర్శన

## -ప్రగతి మైదానంలో విశేష ప్రశంసలు పొందిన " వైల్డ్ వాయిసెస్ అండ్ బిల్టెడ్ ట్లేల్స్" కవితల సంకలనం

## -కవయిత్రి డా. ఆయేషా సుల్తానా కు పలువురి అభినందనలు







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఈనెల ఒకటవ తేదీ నుండి 9వ తేదీ వరకు న్యూఢిల్లీ ప్రగతి మైదానంలో జరిగిన ప్రపంచ పుస్తక ప్రదర్శనలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం పట్టణ నివాసి డాక్టర్ ఆయేషా సుల్తానా విరచిత కవితా సంకలనం " వైల్డ్ వాయిసెస్ అండ్ బిల్టేడ్ టే ల్స్ " సందర్శకులను విశేషంగా ఆకర్షించి , పలువురి అభినందనలను పొందింది. ఏ యు ఫో రియా పబ్లిషర్ ముద్రించిన ఈ కవిత సంకలనం స్టాల్ వద్ద సందర్శకుల నుండి విశేష ఆదరణ , స్పందన లభించింది. కాగా ఢిల్లీ యూనివర్సిటీ , జామియా మిలియా , జామియ హందర్డ్ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు ఈ కవిత సంకలనం ను ప్రశంసిస్తూ .... ఈ రచన మతసామరస్యాన్ని భారత దేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించే గొప్ప ప్రయత్నం మని అభినందనలు తెలిపారు. ముస్లిం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను , అన్యాయాన్ని ఎంతో గంభీరంగా , సమర్థవంతంగా కవిత్వకరించడం బహుద ప్రశంసనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత నుండి ఈ పుస్తకం కు విశేష ఆదరణ లభించడం , పైగా జామియా మిలియ విద్యార్థి ఫారూఖ్ అహ్మద్ ,సుచరిత లు ప్రశంసల వర్షం కురిపించారు.సామాజిక న్యాయాన్ని ఎంతో గంభీరంగా కవిత్వం ద్వారా వ్యక్తం చేయడం బాగుందన్నారు. ఢిల్లీ యూనివర్సిటీ , జామియా హండర్డ్ విశ్వవిద్యాలయాల విద్యార్థులు మరింత ముందుకు పోయి ... నిన్ను ఉత్తమ కవిత్వ సంకలనంగా అభి వర్ణిస్తూ కొనియాడటం విశేషం. పుస్తక ప్రదర్శన ప్రారంభం అయిన కొద్ది సేపటి లోనే డాక్టర్ ఆయేషా సుల్తానా విరచిత కవితా సంకలనం వందల సంఖ్యలో అమ్ముడవటం మరో విశేషం. ఇదిలా ఉండగా సామాజిక చైతన్యం రగిలించడం లో ఈ సంకలనం ముఖ్య మైన పాత్ర పోషిస్తుందని సమీక్షకులు తమా అభిప్రాయాన్ని ప్రకటించారు. కాగా ఈ కవితా సంకలనం " వైల్డ్ వాయిస్సెస్ అండ్ బిల్టెడ్ టే ల్స్ " ఇప్పుడు ఆమె జాన్ లో కూడా లభిస్తుంది.

# నేడే మిర్చి మార్కెట్ సందర్శన



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
బుధవారం ఉదయం 8 గంటలకు అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) రాష్ట్ర ప్రతినిధి బృందం ఖమ్మం మిర్చి మార్కెట్ ను సందర్శించనున్నట్లు అఖిల భారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. మిర్చి సీజన్ ప్రారంభమై 20 రోజులు నుండి మిర్చి మార్కెట్ కు వస్తున్న దశలో వ్యాపారులు సిండికేట్ గా తయారై రేటును తగ్గించడం, మిర్చి కొనుగోలు చేసి కాటా దశలో నాణ్యత లేదని కిరికిరి పెట్టి రేటు తగ్గించి తీసుకోవడంతో తీవ్రంగా రైతు నష్టపోతున్నాడు. ప్రభుత్వం గాని, అధికారులు గాని పట్టించుకోవటంలేదు. ఈ నేపథ్యంలో జరిగే పర్యటనను రైతులు పాల్గొని జయప్రదంగా చేయాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల డైరీ ఆవిష్కరించిన ఎస్. ఈ సురేందర్








**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం విశ్రాంత భవన్ ,గెస్ట్ హౌస్ నందు ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమడైరీ ను విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ ఏ.సురేందర్ ఆవిష్కరించారు . వాల్ క్యాలెండర్ ను, స్ .ఏ ఓ.శ్రీధర్ , డీ.ఈ టెక్నికల్ బాబురావు , డిఇ హీరాలా ల్ , డి.ఈ సి హెచ్ నాగేశ్వరరావు , ఆవిష్కరించినారు . టేబుల్ క్యాలెండర్ ను రాష్ట్ర నాయకులు కిరణ్ చక్రవర్తి , డిఈ వెంకటేశ్వర్లు , కే.రామారావు , ఎం. ప్రసాద్ ఆవిష్కరించినారు . ఈ కార్యక్రమానికి కె రామారావు , అధ్యక్షత వహించినారు . దీనిలో కార్యదర్శి ఏ డి . బి రామకృష్ణ , నివేదిక ప్రవేశ పెట్టినారు . ట్రెజరర్ ఏవో శ్రీధర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ దేవహంస , యస్. రామారావు , పలువురు అసిస్టెంట్ ఇంజనీర్లు ,సబ్ ఇంజనీర్లు , అకౌంట్స్ ఆఫీసర్లు , జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు , ఫోర్ మెన్ , లైన్స్ఫెక్టర్ , లైన్మెన్ , అసిస్టెంట్ లైన్మెన్ , ఆర్టిజన్ , పీసు రేట్ , అన్ మేన్ కార్మికులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథి సూపరెంటెండింగ్ ఇంజనీర్ సురేందర్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ చాలా అత్యంత కీలకమైన రంగము అని దీనిలో పనిచేసేటప్పుడు చాలా జాగ్రత్త వహించాలని వినియోగదారులకు సేవలు అందిస్తూనే ఉద్యోగుల సంక్షేమము పై దృష్టి కొనసాగించాలని కోరినారు . వివిధ అంశాలలో కష్టపడి పనిచేస్తున్న అసోసియేషన్ కార్మికులను అభినందించినారు . మాట్లాడిన నాయకులు ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు తమ లక్ష్యాలను కొనసాగిస్తూ , రావాల్సిన హక్కుల కోసం ఐక్యంగా ఉండాలని , పోరాడాలని సూచించినారు .

# ఖమ్మంలో వృద్ధ దంపతుల బలవన్మరణం

## -ఏపీకి చెందిన వంట మాస్టర్లుగా గుర్తింపు



**ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 11 :**
ఖమ్మం పట్టణంలోని బ్యాంక్ కాలనీలో ఓ ఇంట్లో మంగళవారం వృద్ధ దంపతులు బలవన్మర ణానికి పాల్పడ్డారు. ఇం టి తలుపులు బిగించుకు నిఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లా నరసరావుపేటపట్టణానికి చెందిన నరసింహారావు, కోటమ్మలుగా వీరిని గుర్తించారు. ఖమ్మం బైపాస్ రోడ్డులోనిఓ హోటల్లో వృద్ధ దంపతులు ఇద్దరూ వంట మాస్టర్లుగా పని చేస్తున్నారు. అయితే బలవన్మరణానికి గల కారణాలు తెలియరాలేదు. టూ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికిచేరుకుని, ఘటన గురించి ఆరా తీశారు.

# అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్లో ఖమ్మం సీనియర్ కరాటే మాస్టర్ వేణు మరియు కుమారుడు అభిషేక్ విజయం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఫిబ్రవరి 9 హైదరాబాద్ లోని ఎల్బీ నగర్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో 4th ఇంటర్నేషనల్ ఓపెన్ టూ ఆల్ స్టైల్స్ కరాటే & కుంగ్ ఫు ఛాంపియన్షిప్ - 2025 అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్ న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్టియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది . ఈ టోర్నమెంట్ను 'న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్' వ్యవస్థాపకుడు మరియు అధ్యక్షుడు పీవీ శ్రీ రాములు నిర్వహించారు . నేపాల్ , భూటాన్ , శ్రీలంకతో పాటు తమిళనాడు , మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల నుండి 3000 మంది విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు . ఈ టోర్నమెంట్లో ఖమ్మం జిల్లా సీనియర్ కరాటే మాస్టర్ కరాటే వేణు ఘన విజయం సాధించారు . మరియు తన కుమారుడు మోదుగు అభిషేక్ ఈ కరాటే టోర్నమెంట్ లో పాల్గొని బంగారు పతకం గెలుచుకున్నారు . మీ విజయాలు ఖమ్మం జిల్లాకి గర్వకారణం అని పలువురు కొనియాడారు . కరాటే మాస్టర్ కరాటే వేణు సీనియర్ బ్లాక్ బెల్ట్ కుమిటే విభాగంలో ప్రథమ బహుమతి గోల్డ్ సర్టిఫికెట్ , ఛాంపియన్షిప్ - 2025 ను దక్కించుకుని సినీ నటు భానుచందర్ చేదు మీదుగా అందుకున్నారు .



